

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 08, ఏప్రిల్ 2026 | 16 పేజీలు



## హుజురాబాద్ ప్రజలను

# గోస పెడితే..

## రేవంత్ సర్కారు మూల్యం చెల్లించుకోకతప్పదు..

- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరిక..
- 24గంటల నిరహార దీక్ష చేపట్టిన అఖిలపక్ష సంఘాల నేతలు..
- హాజరైన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్‌కుమార్

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో పాలక ప్రభుత్వాలు ఏ సంక్షేమ కార్యక్రమం చేపట్టిన ముందు ప్రజల ప్రాణాలు, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాంటిది రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తే.. కరోనా వ్యాధి కన్న విషపూరితమైన డంపింగ్ యార్డు నిర్మాణాన్ని హుజురాబాద్-సిర్సపల్లి గ్రామాల మధ్యన ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఉద్దేశం హుజురాబాద్ ప్రజల ప్రాణాలు హరించడానికా..? 119 నియోజకవర్గాలలో హుజురాబాద్ ప్రజలు చేసిన పాపామేంటి..? ఆ యార్డు నిర్మాణం వల్ల ప్రజలకు లాభమేంటి..? వారి ప్రాణాలు తీయడమేనా..? అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు.



## జగిత్యాల మున్సిపాలిటీలో

# ఏసీబీ తనిఖీలు

- ప్రతి డిపార్ట్మెంట్ తనిఖీలు 8 గంటలు తనిఖీలు
- వెలుగులోకి వచ్చిన పలు అక్రమాలు
- అన్ని శాఖలలో అవినీతి ప్రాపర్టీ టాక్సీ, డీజిల్, షాపుల టెండర్లు నిర్వహణ లేదు.. పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం
- కరీంనగర్ రేంజ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా అన్ని శాఖలలో అవినీతి జరుగుతున్నట్లు ఫిర్యాదు మేరకు అన్ని శాఖలను తనిఖీలు నిర్వహించామని అనేకంగా అవినీతి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కరీంనగర్ రేంజ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ రేంజ్ ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 13 మంది సిబ్బంది నలుగురు ఆడిటర్స్ ఇద్దరూ 2లో



## భక్తులకు ఎలాంటి

# ఇబ్బందులు కలగవద్దు

2లో

- ముందస్తు చర్యలు తీసుకోవాలి
- అధికారులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ పరిశీల నజిల్లాలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పిపిటి (పి పి టి) సమావేశంలో టెక్నికల్ కమిటీ సమగ్ర పరిశీలన నిర్వహించింది.

## ప్రజలను పట్టించుకోని పాలన

### రామగుండం రెవెన్యూ కార్యాలయం గందరగోళం

- అధికారుల లేమిపై మౌనం
- సేవలు నిలిచిపోయినా స్పందన శూన్యం
- విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యం
- ఆ ధృవీకరణ పత్రాల కోసం ఇబ్బందులు

2లో




# జగిత్యాల మున్సిపాలిటీలో ఏసీబీ తనిఖీలు

ప్రతి డిపార్ట్మెంట్ తనిఖీలు 8 గంటలు తనిఖీలు

వెలుగులోకి వచ్చిన పలు అక్రమాలు

అన్ని శాఖలలో అవినీతి ప్రాపర్టీ టాక్సీ, డీజిల్, షాపుల టెండర్లు నిర్వహణ లేదు.. పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం

కరీంనగర్ రేంజ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా అన్ని శాఖలలో అవినీతి జరుగుతున్నట్లు ఫిర్యాదు మేరకు అన్ని శాఖలను తనిఖీలు నిర్వహించామని అనేకంగా అవినీతి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కరీంనగర్ రేంజ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ రేంజ్ ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 13 మంది సిబ్బంది నలుగురు ఆడిటర్స్ ఇద్దరూ వీక్నెస్ లతో 8 గంటలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల మున్సిపాలిటీ లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ రేంజ్ ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీలో ప్రతి శాఖను తనిఖీ చేశామని అందులో ప్రాపర్టీ టాక్స్ తో పాటు కమర్షియల్ బిల్డింగులకు సంబంధించి టాక్స్ వసూలు పూర్తిస్థాయిలో జరగలేదని గత ఐదు సంవత్సరాల క్రితం ఆటోలు మిస్సింగ్ అయితే ఇప్పటివరకు ఎలాంటి వివరాలు సేకరించలేదని, పట్టణంలో మున్సిపాలిటీ షాపులకు సంబంధించి రిటెండర్ జరగలేదని ,మున్సిపల్ వెహికల్స్ డీజిల్ విషయంలో అనేక లోపాలు ఉన్నాయని ఎల్ ఆర్ ఎస్ సంబంధించిన విషయంలో అనేక లోపాలు ఉన్నట్లు తమ తనిఖీలలో తేలింది అన్నారు అలాగే పట్టణంలో పాకింగ్ మిషన్స్ కెమికల్స్ వాడినారా వాడలేదు అనే రికార్డులు వివరాలు నమోదు చేయలేదని స్టేషనరీ బిల్స్ అప్రూవల్ రికార్డ్స్ రాయలేదని జిఎస్టి సంబంధించిన రికార్డులు ఏమి రాయలేదని పేర్కొన్నారు అలాగే కార్మికుల సంబంధించి నిత్యవసర వస్తువుల విషయమై ఇస్తున్నారా ఇవ్వడం లేదా రికార్డులో పేర్కొనలేదని అలాగే యూపీఏలో ట్రాన్సాక్షన్స్ చేసినట్లు రికార్డులో పేర్కొన్నారని ఆ ట్రాన్సాక్షన్స్ ఎవరు చేశారనేది విచారణలో తేలనుంది అన్నారు అలాగే స్టాపు బయోమెట్రిక్ మెంటన్ చేస్తలేరని నిరుపయోగంగా ఉండడంతో సిబ్బంది ఎప్పుడొస్తున్నారు? ఎప్పుడు వెళుతున్నారు అనే విషయాలు తెలియడం లేదన్నారు అంతే కాకుండా పట్టణంలో యాడ్స్, ఫ్లెక్సీలు హోర్డింగులు కు సంబంధించి డబ్బులు వసూలు చేసినట్లు రికార్డులో నమోదు చేయలేదని అన్ని శాఖలకు సంబంధించి డాటా మొత్తం తీసుకున్నామని పేర్కొన్నారు పట్టణంలో అనేక ప్రాంతాలలో ప్లాట్లు ఆక్రమించుకొని ఇంటి నెంబర్లు అక్రమంగా వేసుకొని రిజిస్టర్ చేసినట్లు అనేక ఫిర్యాదులు మా దృష్టికి వచ్చాయని వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఇంటి నెంబరు రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు అన్ని శాఖలలో జరిగిన అవినీతి ని పూర్తిస్థాయిలో విచారిస్తామని ఈ విచారణ అన్ని శాఖల సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించిన తర్వాతనే ఎవరెవరు అవినీతికి పాలు పడ్డారు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ తనికీలలో కరీంనగర్ రేంజ్ ఏసీబీ ఇన్స్పెక్టర్ పున్నం చంద్రం తిరుపతి ,ప్రేమ్ కుమార్ తో పాటు 13 మంది సిబ్బంది నలుగురు ఆడిటర్స్ ఇద్దరు వి ట్నెస్ లు పాల్గొన్నారు.





# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు

ముందస్తు చర్యలు తీసుకోవాలి

అధికారులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుగోదావరి పుష్కరాల పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ పరిశీల నజిల్లాలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పిపిటి (పి పి టి) సమావేశంలో టెక్నికల్ కమిటీ సమగ్ర పరిశీలన నిర్వహించింది. ఈ పరిశీలనకు ఇంజినీర్ఇన్‌చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన మౌలిక వసతుల అభివృద్ధి, భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, ఘాట్‌ల అభివృద్ధి పనులు, రహదారి మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలను వేగవంతం చేయాలని టెక్నికల్ కమిటీ సూచించింది. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఈ.ఈ.పి.ఆర్. లక్ష్మణ్ రావు, ఈ.ఈ. ఆర్ అండ్ బి శ్రీనివాస్, ధర్మపురి టెంపుల్ ఈవో శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారుల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రజలను గోసపెడితే..

# రేవంత్ సర్కారు మూల్యం చెల్లించుకోకతప్పదు..

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరిక..

వేలాది మందితో 24గంటల నిరహార దీక్ష చేపట్టిన అఖిలపక్ష సంఘాల నేతలు..

హాజరైన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్‌కుమార్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాలక ప్రభుత్వాలు ఏ సంక్షేమ కార్యక్రమం చేపట్టిన ముందు ప్రజల ప్రాణాలు, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాంటిది రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు డంపింగ్ యార్డు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తే.. కరోనా వ్యాధి కన్న విషపూరితమైన డంపింగ్ యార్డు నిర్మాణాన్ని హుజురాబాద్-సిర్సపల్లి గ్రామాల మధ్యన ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఉద్దేశం హుజురాబాద్ ప్రజల ప్రాణాలు హరించడానికా..? 119 నియోజకవర్గాలలో హుజురాబాద్ ప్రజలు చేసిన పాపామేంటి..? ఆ యార్డు నిర్మాణం వల్ల ప్రజలకు లాభమేంటి..? వారి ప్రాణాలు తీయడమేనా..? అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద వేలాది మందితో 24గంటల నిరాహారదీక్షలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అంతకుముందు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, అఖిల పక్ష సంఘాల నేత పల్కాల ఈశ్వర్‌రెడ్డితో పాటు వందమందికిపైగా పలు రాజకీయ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. దీక్ష శిబిరం వద్దకు అఖిలపక్ష సంఘ నాయకులు, సభ్యులు అభిమానులు, ప్రజలు డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ దీక్ష శిబిరాల వద్దకు చేరుకున్నారు. అనంతరం దీక్ష శిబిరం వద్ద వేద పండితులు, ముస్లిం మత పెద్దలు, క్రైస్తవ పాస్టర్లు సర్వమత ప్రార్థనలు చేసి నిరాహార దీక్షలు ప్రారంభించి, మద్దతుగా నిలిచారు. పరిసర గ్రామాల నుండి ఈ నిరాహార దీక్షకు మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ ఈ దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ దీక్ష కార్యక్రమానికి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పలు రాజకీయ పార్టీల నేతలతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అఖిల పక్ష ప్రజాసంఘాల నేతలు వేల సంఖ్యలో మహిళలు, పురుషులు దీక్ష శిబిరానికి చేరుకుని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు సుమారు వందమందికి నుదుట తిలకం దిద్ది పూలమాలలు వేసి నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంత ప్రజలు గత 17రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతంలో అశాంతిని, అలజడిని సృష్టించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపన్నిందని, హుజురాబాద్ ప్రజలను హరిగోసపెట్టాలని రేవంత్‌రెడ్డి సర్కారు చూస్తుందని నియోకవర్గ ప్రజల ఓపిక నశిస్తే.. ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకవస్తుందని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఈ డంపింగ్ యార్డు నిర్మాణం జరుగుతే 25గ్రామాలు స్మశానవాటికలుగా మారిపోతాయని వ్యవసాయ భూములు, పశుపక్షాదులు జివకోటి నశించిపోతాయని, ఆ విష వాయువులు 25-30 కిలీమీటర్లు విస్తరిస్తాయని దాని వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డు నిర్మాణం విరమించుకునేవారకు తన ప్రాణాలైన అర్పించి హుజురాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడుతానని కౌశిక్‌రెడ్డి శపథం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాపై కోపం ఉంటే నన్ను ఊరితీయండి అంతేకానీ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను హరించకండి అంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## ప్రజల ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి ఇంత చులకన... ? వినోద్‌కుమార్

హుజురాబాద్ మున్సిపాఇటీ పరిధిలో వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని చెత్త చెదారన్ని వ్యర్థ పదార్థాలను, తీసుకవచ్చి హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చయడం ఎమిటని మాజీ పార్లమెంట్ బోయినిపల్లి వినోద్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అఖిలపక్షాల సంఘాలు చేపట్టిన నిరాహారదీక్షలకు వినోద్‌కుమార్ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ యార్డు ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, భూగర్బజలాలు, ప్రజలు తాగే మంచినీరు కలుషితమయ్యే ప్రమాద్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. 20-30 గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేసారు. ప్రజల ప్రాణాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని వినోద్‌కుమార్ హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకంఠంతో ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం ప్రజాస్వామ్య పద్దతిలో నిరాహారదీక్షలుచేస్తూంటే ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. రాజకీయ పట్టింపులకు, పంతాలకు పొకుండా ప్రజల ప్రాణాలను కాపాడవల్సిన బాధ్యత ప్రభుత్వం ప్రాణాలపై ఉందన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ సంఘం, అర్చక సంఘం, ఎల్ఐసి ఏజెంట్ల సంఘం, ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం, ట్రస్మా సంఘం నాయకులు, ప్రైవేట్ విద్యాసంస్థల నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యసంఘాల నాయకులు పొలాడి రామారావు, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, వర్దినేని రవీందర్‌రావు, కట్కూరి మల్లారెడ్డి, గందె రాదిక శ్రీనివాస్, వేల్పుల రత్నం, హనుమంతుగౌడ్, పొల్సాని రామారావు, కొలిపాక శ్రీనివాస్, వెంకట్‌రావు, కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి, మారపల్లి సుశీల, సందెల్ల వెంకన్న, గోపాల్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులతోపాటు వేల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ప్రజలను పట్టించుకోని పాలన రామగుండం రెవెన్యూ కార్యాలయం గందరగోళం

అధికారుల లేమిపై మోనం

సేవలు నిలిచిపోయినా స్పందన శూన్యం

విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యం

ఆ ధృవీకరణ పత్రాల కోసం ఇబ్బందులు

**గోదావరిఖని,ప్రభాతవార్త:** రామగుండం మండలంలో పరిపాలనా వైఫల్యం బహిర్గతమవుతోంది. మండల రెవెన్యూ కార్యాలయంలో కీలక అధికారుల బదిలీలు, మరికొందరు సెలవులు తీసుకోవడంతో కార్యాలయం పూర్తిగా నిర్వీర్యమైంది. అయితే ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలాంటి స్పందన చూపకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు అవసరమైన సేవలు నిలిచిపోయినా పట్టించుకునే వారు లేని దుస్థితి నెలకొంది. రెవెన్యూ సేవలు లేక ప్రజలు రోజులు తరబడి తిరుగుతూ అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రవేశ పరీక్షల సమయం దగ్గర పడుతున్నా అధికారులు కనీస బాధ్యత చూపకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన యంత్రాంగమే నిర్వీర్యంగా మారడం పాలన వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు మండ పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి పరిస్థితిని సరిదిద్దకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.



# ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందేలా పని చేయాలి

### విద్య, ఆరోగ్యం, రెవెన్యూ సేవల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి

### పెండింగ్ దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలోని తేలు కుంట గ్రామంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాల, పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూలపల్లి తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి. హెచ్. సి.)లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కేజీబీవీలో విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని విచారించగా, ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట సిబ్బంది ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం సిద్ధం చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. జూలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూ భారతి దరఖాస్తులను సమయానికి డిస్పోజ్ చేయాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్లాట్ వారీగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు సేవలందించడంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల్లో సమయపాలన పాటించడం తో ముఖ్యంగా ఓపీ సమయాల్లో వైద్యులు తప్పనిసరిగా హాజరై ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి

### పిట్టల ఎల్లయ్యపల్లిలో 35 లక్షలతో అభివృద్ధి పనులు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో 15 లక్షల సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణా రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల మూడు మాసల్లో అనేక అభివృద్ధి పనులు శేషామని అన్నారు. ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరుగుతుంది అలాగే ప్రజా ప్రభుత్వంలో పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక 65 లక్షలు రూపాయల నిధులతో గ్రామ అభివృద్ధి కి కేటాయించమని పాఠశాల కాంపౌండ్ వాల్ అలాగే అంగన్వాడీ భవనం, మహిళా ఐకేపీ సంబంధించిన మహిళా సమైక్య భవనం కోసం వారం రోజుల్లో 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు త్వరలోనే గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి చేసుకుంటామని గ్రామప్రజల ఆలోచన మేరకే గ్రామ అభివృద్ధికి మంచి ప్రణాళికలు వేసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుకుందామని అన్నారు త్వరలోనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్సు డిపో నిర్మాణం పూర్తి అవ్వడంతోనే పిట్టలఎల్లయ్య పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని అలాగే ఓదెల నుండి కొమరవెల్లి, వేములవాడ తోపాటు పలు ప్రాంతాలకు ప్రజలు వెళ్లే విధంగా బస్సు సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/ రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు, కళ్యాణలక్ష్మి ్మ/షాది ముబారక్ చెక్కులు అందించడం జరుగుతుంది అని అన్నారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పిట్టల రవి కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్ సర్పంచులు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు నాయకులు పడాల రాజు, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకర్, ఎడెల్లి విజపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఆవాల ప్రసాద్, రంగు మల్లేష్, సామ డిల్లీ శంకర్, కొప్పుల రవి, రెడ్డి రజింకాంత్, బొంగోని శ్రీనివాస్, బైరి రవి గౌడ్, గుగులోత్ నిమ్మ, తీర్థాల వీరయ్య, మార్కెట్ డైరెక్టర్లు సమ్మయ్య, కొమురయ్య, నరేష్, తాళ్లపల్లి సదయ్య, ప్రజా ప్రతినిధులు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి స్మగ్లర్లకు 12 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లకు 12 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడిందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసు వివరాలను మంగళవారం సీపీ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. కర్ణాటకకు చెందిన రామ్ గుణాజీ, సయ్యద్ హుసేన్సాబ్, మెదక్ జిల్లాకు చెందిన కేతావత్ మారుతీ, జాదవ్ విజయ్ కుమార్ 9 ఫిబ్రవరి 2019న రాజీవ్ రహదారిపై ఏపీ 28 సీజీ 8441 నంబర్ గల మారుతి సుజుకి ఎసఎక్స4 కారులో గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. అప్పటి ఎసఐ దేవేందర్, కానిస్టేబుల్స్ సాంబశివరావు, సంపత్, రమేష్ నాయక్, టాస్క్ ఫోర్స్ సీఐ సేరిలాల్, కానిస్టేబుల్స్ సురేందర్, మల్లేష్ వాహన తనిఖీలు చేయగా కారులో 144 కిలోల గంజాయి లభించిందని పేర్కొన్నారు. తహసిల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితులను అరెస్టు చేశారని తెలిపారు. అప్పటి ఎసఐ రాజేష్ కేసు నమోదు చేయగా, సీఐ జి. మహేందర్ రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారని వివరించారు. పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జి కె. సునీత నిందితులు నేరం చేసినట్లు నిర్ధారిస్తూ నలుగురికి 12 ఏళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2,00,000 రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి కీలక పాత్ర పోషించారని, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో సహకరించిన సీఐ జి. సుబ్బారెడ్డి, ఎసఐ పి. చంద్రకుమార్, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్ పి. కోటేశ్వర రావులను సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్

### -సరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలు, 15 లీటర్ల మద్యం స్వాధీనం

### -సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని డిఎస్పి నాగేంద్ర చారి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం ఉదయం సిరి సిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్వీర్ సింగ్ చందర్ సింగ్లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు .ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్, ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి అభినయ్, సి. హెచ్. ఓ రమేష్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

### చికిత్స పొందుతూ మృతి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం రామకృష్ణాపూర్ ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తూండ్ల సుమతి (50) తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులతోమనస్థాపానికి గురై ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ నెల 4వ తేదీన ఉదయం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలియని పురుగుమందు సేవించింది. అనంతరం అపస్మారక స్థితిలో కాలు జారి తన ఇంటి సమీపంలోని బావిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం సుమారు 9:10 గంటల సమయంలో సుమతి మరణించినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. ఈ ఘటనతో ఇప్పలపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## తొమ్మిదేళ్ల బాలుడిని బలితీసుకున్న గుండెపోటు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. తొమ్మిదేళ్ల చిన్నారి గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చంద్రశేఖర్, నవిత దంపతుల కుమారుడు నిశాంత్ 9 స్థానిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నాడు. సోమవారం గ్రామ శివారులోని శివాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిశాంత్ అక్కడ ఆడుకుంటూ ఉండగా ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలుడిని జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నిశాంత్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు మరణానికి ప్రాథమిక కారణం గుండెపోటు అని వైద్యులు వెల్లడించారు. తండ్రి చంద్రశేఖర్ జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు నిశాంత్ ఒక్కగానొక్క కుమారుడు కావడంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు కళ్లముందే విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించడం గ్రామస్థులను కన్నీరు పెట్టించింది. బాలుడి అకాల మరణంతో పొరండ్ల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

కోరుట్ల వార్త

# ఒకప్పుడు సులభం.. ఇప్పుడు గగనం

## భీమారంలో మండలంలో సర్టిఫికెట్ జారీ ప్రక్రియ అస్తవ్యస్తం..?

భీమారం, ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలని, కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా వేగంగా సర్టిఫికెట్లు అందాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖీగ్రామ పంచాయతీ అధికారులఖీ వ్యవస్థ భీమారం మండలంలో రివర్స్ గేర్‌లో నడుస్తోంది. ఐదుగురు అధికారుల నియామకంతో పనులు సులభతరం అవుతాయని భావిస్తే, ఇప్పుడు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. గతంలో మీసేవ ద్వారా సులువుగా పూర్తయ్యే పనులు, ఇప్పుడు జీపీఓల సంతకాల చుట్టూ తిరుగుతూ కాలయాపనతో నిలిచిపోతున్నాయి. గతంలో ఆదాయం, కులం, నివాసం, జనన, మరణ సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసి ఎమ్మార్వో కార్యాలయంలో పత్రాలు సమర్పిస్తే రెండు నుంచి మూడు రోజుల్లో సర్టిఫికెట్లు అందేవి. అయితే ప్రస్తుతం జీపీఓ సంతకం, ఆర్ఐ సంతకం వంటి అదనపు దశలు చేరడంతో ప్రక్రియ క్లిష్టమైంది. ఒక సర్టిఫికెట్ కోసం ప్రజలు పలుమార్లు గ్రామం, మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు కేవలం ఐదుగురు జీపీఓలను నియమించడంతో ఒక్కొక్కరు 2 నుండి 3 గ్రామాలను పర్యవేక్షి ంచాల్సి వస్తోంది. వీరు ఏ గ్రామంలో ఎప్పుడు ఉంటారో తెలియక, అటు



పంచాయతీ ఆఫీసు చుట్టూ, ఇటు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదక్షి ణలు చేస్తున్నారు.

**వలస కుటుంబాల గోస**

భీమారం మండలంలో అధిక శాతం మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి ఉండటంతో ఇళ్లలో మహిళలు, పిల్లలు, వృద్ధులు మాత్రమే ఉంటున్నారు. వీరికి విద్య, సంక్షేమ పథకాల కోసం అవసరమైన ధృవపత్రాలు పొందడం కష్టసాధ్యంగా మారింది. ఆఫీసుల చుట్టూ తిరగలేక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. అధికారుల నిరక్ష ్యం, అవినీతి వారిని మరింత కుంగదీస్తున్నాయి. గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకుని నేరుగా ఎమ్మార్వో ఆఫీసులో ఇస్తే పని పూర్తయ్యేది. కానీ ఇప్పుడు మొదట జిపిఓ సంతకం, ఆపై ఆర్ఐ సంతకం, ఆ తర్వాతే మీ సేవలో దరఖాస్తు.. ఇలా ఒక సర్టిఫికెట్ కోసం సామాన్యుడు మూడు నాలుగు రోజులు పని మానుకుని తిరగాల్సి వస్తోంది. జిపిఓలు దొరికినా 'ఎంక్వయిరీ చేయాలి, రేపు రండి' అంటూ కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. దీంతో సాధారణ ప్రజలు రోజువారీ పనులు మానుకుని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**జీపీఓ తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు**

మండలంలోని ఒక జీపీఓ తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ సర్టిఫికెట్ కావాలన్నా 'మామూళ్లు' ఇస్తేనే సంతకం పెడుతున్నారని, లేదంటే ఆధార్ కార్డులో తప్పులున్నాయని, అడ్రస్ సరిగ్గా లేదని వంకలు పెడుతూ వేధిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. సదరు అధికారి నేరుగా కాకుండా గ్రామంలో తనకు అనుకూలమైన ఒక వ్యక్తిని మధ్యవర్తిగా పెట్టుకుని వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. "సార్‌కు ఎంతో కొంత ఇస్తే పని త్వరగా అవుతుంది" అంటూ మధ్యవర్తి చేసే బేరసారాలకు విసిగిపోయిన ప్రజలు, వేరే దారి లేక జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

గ్రామాల్లో జరుగుతున్న ఈ తతంగంపై సర్పంచ్‌లకు ఫిర్యాదు చేసినా, వారు పట్టించు కోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులతో ఉన్న సత్సంబంధాల వల్లో లేదా ఇతర కారణాల వల్లో గానీ, ప్రజల సమస్యలపై వారు నోరు మెదపకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భీమారం మండలంలో జిపిఓల పనితీరుపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను సరళీకృతం చేసి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా చూడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గురుకుల సోషల్ వెల్ఫేర్ ఫలితాలలో ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మంగళవారం రోజు విడుదలైన గురుకుల సోషల్ వెల్ఫేర్ ఫలితాలలో కట్లకుంట గ్రామానికి చెందిన ఎంపీపీఎస్ కట్లకుంట ఎస్సి కాలనీ పాఠశాల నుండి ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు 6వ తరగతికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులలో కే. ఆధ్య శ్రీ, కే. మోన్య, బి. అంశుత్, యం. హృతిక్, ఏ. విరాట్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల, తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిలను కలిసిన నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇటీవల నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం. సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల యువతికి సిటిఈటిలో విజయం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన గెల్లె గంగాధర్ కుమార్తె గెల్లె మేఘమాల కేంద్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2026లో విజయాన్ని సాధించారు. ఈ పరీక్షలో మేఘమాల మొత్తం 150 మార్కులకు గాను 86 మార్కులు సాధించి అర్హత పొందారు. ఈ పరీక్షలో మంచి మార్కులు సాధించిన పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.

## కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఉత్తమ డయాలసిస్ కేంద్ర పురస్కారం

కోరుట్ల, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా జరిగిన కార్యక్రమంలో, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఖీఉత్తమ డయాలసిస్ కేంద్రంఖీ పురస్కారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీత రాణి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డీసీహెచ్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### శాస్త్రీయ దృక్పథంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రజారోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని కాటారం ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ మోనిక తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2026 సంవత్సరానికి గాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యానికి కలిసికట్టుగా.. శాస్త్రాన్ని ఆదరించండి అనే నినాదాన్ని నిర్ణయించిందని డాక్టర్ మోనిక పేర్కొన్నారు. మారుతున్న కాలంలో మానవాళి ఆరోగ్యానికి విజ్ఞాన శాస్త్రం, పరిశోధనలు ఎంత కీలకమో ఈ థీమ్ నొక్కి చెబుతుందని ఆమె వివరించారు. ప్రస్తుత ప్రపంచంలో కొత్త రకమైన వ్యాధులు, ఇన్ఫెక్షన్లు పుట్టుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కోవాలంటే కేవలం శాస్త్రీయ పరిశోధనలు, ఆధారిత వైద్య సేవలు మాత్రమే మార్గమని ఆమె అన్నారు. వైద్యులు, శాస్త్రవేత్తలు మరియు ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మోనిక ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఆరోగ్యం అంటే కేవలం మనుషుల ఆరోగ్యం మాత్రమే కాదని, పర్యావరణం మరియు జంతువుల ఆరోగ్యం కూడా ఇందులో భాగమేనని చెప్పారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే అది నేరుగా మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, అందుకే పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. మనమందరం శాస్త్రీయ పద్ధతులను నమ్మి, మూఢనమ్మకాలను వీడాలన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ, పరిశుభ్రత పాటిస్తూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం అని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పేదింట నెలకొన్న విషాదం ప్రమాదవశాత్తు నీటిలో మునిగి యువకుని మృతి

కోరుట్ల, ప్రభాతవార్త



తన కుటుంబ జీవనం పేదరికంలో మగ్గిపోతుందని తాను తన కుటుంబ బాధ్యతను నెత్తిన పెట్టుకొని దుబాయ్ దేశం వెళ్లి కష్టపడి ఓ మంచి స్థాయికి చేరుకున్నాడు. దుబాయ్ దేశం నుంచి ఇండియాకు వచ్చి సరదాగా గడుపుదామని కోరుట్ల కు చెందిన ఇద్దరు స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లారు. కర్ణాటకలోని విభూత జలపాతాన్ని సందర్శించేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. కోరుట్లకు చెందిన శీలం అజయ్ (25) గత పది రోజుల క్రితం గల్ఫ్ దేశం నుండి తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. కోరుట్ల కు చెందిన సాయి, నిఖిల్ అనే ఇద్దరు స్నేహితులతో కలిసి కర్ణాటకలోని విభూత జలపాతానికి వెళ్లారు. జలపాతం వద్ద ఈత కొట్టే సమయంలో అజయ్ ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. గమనించిన స్నేహితులు అజయ్ ని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అజయ్ ఆచూకీ దొరకలేదు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, అజయ్ మృతదేహం లభ్యమైంది. విహారయాత్రలో సంతోషంగా గడుపుదామనుకున్న అజయ్ నిర్జీవంగా ఇంటికి చేరడంతో అజయ్ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చేతికిందొచ్చిన కొడుకు అకాల మరణం చెందడంతో కోరుట్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, జిల్లా రవాణా అధికారి సంతోష్, కార్మిక శాఖ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ -ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా



ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓపిఎంఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కౌలు రైతు ధ్రువీకరణ పత్రం' ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు.

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకత వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ ఉన్నత పాఠ శాలలో ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల కోసం గ్రాడ్యు యేషన్ డే వేడుకలనుమంగళ వారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ పెంచుకుని, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని నిర్వాహకులు సూచించారు.యూకేజీ



విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభకు తల్లిదండ్రులు, అతిథులు అభినందనలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల మార్గ దర్శకత్వంపై ఆధారపడి ఉంటుం దని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రిన్సి పల్ జ్యోతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాదాల్లోకి అంజనీపుత్ర సంస్థను లాగితే చట్ట ప్రకారం ముందుకెళ్తాం

అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** వివాదాల్లోకి అంజనీపుత్ర సంస్థను లాగితే చట్ట ప్రకారం ముందుకెళ్తామని అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి హెచ్చరించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో గుర్రాల శ్రీధర్, పిల్లి రవి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా రాఘవపూర్‌కు చెందిన తోడేటి సంధ్యకు, శాంతి నగర్‌కు చెందిన దంపతులు ఒడ్డం స్వరూప చిన్నయ్యకు సంబంధించిన వివాదంలో తమ సంస్థకు ఎటువంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు. బాధితులు గతంలో తమ సంస్థలో 8.65 లక్షల రూపాయలతో ప్లాటు కొనుగోలు చేయగా, దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కూడా పూర్తయి రెండు సంవత్సరాలు దాటిందని పేర్కొన్నారు. ఇటీవల బాధితుల వద్ద డబ్బు, బంగారం కాజేసిన ఘటనలో తోడేటి సంధ్య అనే మహిళ తమ సంస్థ పేరును వివాదాల్లో వాడటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంజనీపుత్ర సంస్థ ప్లాటు విక్రయం, రిజిస్ట్రేషన్ విషయాల్లో ఖచ్చితంగా ఉంటుందని తెలిపారు. అక్రమ వసూళ్లకు పాల్పడి అంజనీపుత్ర సంస్థ పేరు వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 40 లక్షల రూపాయలు, 7 తులాల బంగారం మేర వృద్ధ దంపతులకు టోకరా వేసిన ఘటనలో సంధ్యపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంజనీపుత్ర సంస్థ 8 జిల్లాల వరకు విస్తరించి ఉందని, ఎక్కడా తమ వినియోగదారులు ఇబ్బంది పడ్డ దాఖలాలు లేవని వివరించారు. ఇప్పటికైనా ప్రజలు, సంస్థ వినియోగదారులు వాస్తవాలు గమనించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# భక్తుడు పోగొట్టుకున్న బంగారు బ్రేస్‌లైట్ తిరిగి అప్పగింత

– రాజన్న ఆలయంలో ఆసక్తికర ఘటన

**వేములవాడ, ప్రభాతవార్త:** నర్సంపేటకు చెందిన రంపిన ప్రణయ్ అనే భక్తుడు వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దర్శనం చేసుకున్న అనంతరం ఆలయం బయటకు వెళ్తుండగా 8 గ్రాముల 130 మిల్లీ గ్రాముల బంగారు బ్రేస్‌లైట్ ఆలయం ముందు భాగంలో పోగొట్టుకున్నాడు. అక్కడ పెలాలు అమ్ముకునే పెలాలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు ఆ బ్రేస్‌లైట్ తమదేనని చెప్పుకుంటూ వాదనకు దిగారు. ఈ సమయంలో వేములవాడ గాంధీ నగర్‌లో గత పది సంవత్సరాలుగా సోడా బండి వ్యాపారం చేసుకున్న కొంపల్లి రమేష్ ఆ బ్రేస్‌లైట్‌ను వారి దగ్గర నుంచి తీసుకొని ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌పిఎఫ్ హోంగార్డుకు అందజేశారు. అనంతరం హోంగార్డులు ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఆ విషయాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు తెలియజేశారు. భక్తుల ద్వారా సమాచారం అందడంతో ఆలయ అధికారులు వివరాలు సేకరించి, రశీదులు పరిశీలించి, బ్రేస్‌లైట్ నిజమైన యాజమాని



అయిన రప్పిన ప్రణయ్‌కు ఆలయ ఈవో ఎస్.అంజనా రెడ్డి చేతుల మీదుగా తిరిగి అందజేశారు. నిజాయితీగా వ్యవహరించిన కొంపల్లి రమేష్‌ను ఆలయ ఈవో అభినందించి, స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌పిఎఫ్, హోంగార్డులు సిబ్బందికి, ఆలయ సిబ్బందికి కూడా ఈవో అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జడ్జి దుర్గం గణేష్

ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ పేర్కొన్నారు.మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ శిబిరంలో ప్రతిమ హాస్పిటల్ వైద్యులు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు సహా సుమారు 150 మందికి రక్తపోటు, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఆకుకూరలు, విటమిన్లు అధికంగా లభించే ఆహారం తీసుకోవాలని సూచించారు.రైస్ మిల్లుల ద్వారా వచ్చే కాలుష్యం వల్ల వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వయోవృద్ధులు మితాహారం తీసుకోవడం మంచిదని, వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆవుల శివకృష్ణ, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, ప్రతిమ సీఈవో సి.రాంచందర్ రావు,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ఎన్. ప్రసాద్,హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ కౌశిక్,ఫౌండేషన్ మేనేజర్ గీతా రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహిం చారుఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిపారు ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బడి మానేసిన పిల్లలు, అనాధ పిల్లలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు.అదేవిధంగా మండలాన్ని"బాలల స్నేహపూర్వ మండలం"గా అభివృద్ధి చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ మోహన్ చారి ,ఎంపీవో శ్రీధర్ ,మండల వైద్యాధికారి మహేందర్ ,ఏసీడీపీఒ సంపద కుమారి, మండల విద్యా అధికారి మహేష్ ,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ ఏఎస్ఐ నీలిమ ,మండ ఏపీవో తిరుమల ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ , మండల సర్పంచ్లు,సెక్రటరీల యూనిట్‌కు చెందిన ప్రొటెక్షన్ ఆఫీసర్లు నిర్మల గారు ఔట్ రీచ్ వర్కర్స్ శ్రావణ్ గారు,కల్పన గారు,చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్లు రమాదేవి గారు, రవళి పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని,రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,మాజీ మున్సి పల్ చైర్మన్ గిరి నాగభూషణం,జగిత్యాల ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి,సేవాదళ్ అధ్యక్షులు ముఖేష్ ఖన్నా.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు కూడా ఉన్నారు.

# ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయం

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా**
**పి హెచ్ సి సిబ్బందికి సత్కారం.**
**సర్పంచ్ పుల్ల సాయ గౌడ్.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** వైద్య,ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందించే వైద్య సేవలు అభినందనీయం అని సర్పంచ్ పుల్ల సాయ గౌడ్ అన్నారు. మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉత్తమ సేవలందించిన వైద్యులు, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలకు సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ మంగళవారం సేవా పురష్కారం అందచేశారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందితో జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక సన్మాన సమావేశం ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని శాలువాలతో సాయ గౌడ్ సత్కరించారు. ఈసందర్భంగా ఉత్తమ వైద్యురాలు గా డా.తాటిపర్తి శివాని ప్రజలకు అందుబాటులో ఉంటూ, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ,ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తున్నందుకు ఆమెను మెమోంటో,శాలువాతో ప్రశంసించారు.అలాగే ఉత్తమ ఏఎన్ఎం గా ఎన్. ప్రియదర్శిని,గ్రామాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేస్తూ కృషి చేస్తున్న ఆశా కార్యకర్తలు సిలువేరి మమత రంగారావుపేట,చిలువేరి రేఖ కొండ్రికర్ల గ్రామాలకి చెందిన వారిని ఉత్తమ ఆశా కార్యకర్తలుగా ఎంపికయినట్లు వారిని సైతం సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్ల



సాయ గౌడ్ మాట్లాడుతూ.. మండల,గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్‌సీ సిబ్బంది చేస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని,ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,వార్డు సభ్యుడు రాజేశం ,పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సేవలు అందిచడమే లక్ష్యం

**డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి.**




**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత, మారుమూల ప్రజలకు వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అని డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ అందత్వ నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా.. మంగళవారం సురక్ష హాస్పిటల్ మెటుపల్లి సౌజన్యంతో లయన్స్ డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ త్రివేణి రెడ్డి లు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందచేశారు.అలాగే గ్రామ ప్రాథమిక పాఠశాలలో పావనికంటి హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పిల్లలకు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు,బొమ్మెల శంకర్, ఆల్రౌండర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన నలంద డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు..

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న బీఎస్సీ, బీకాం, బి బి ఏ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు స్థానిక శిరీ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి నలంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత సర్పంచులు అయిన నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ, మేడిపల్లి మండలం గోవిందారం సర్పంచ్ ఉమా రాణిలు హాజరయ్యారు. తమ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో రాజకీయాల్లో ప్రవేశించి మొదటి ప్రయత్నంలోనే సర్పంచులుగా ఎన్నికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, వారి స్ఫూర్తితో కళాశాల విద్యార్థులు, యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజాన్ని తమ కొత్త ఆలోచనలతో ముందుకు తీసుకెళ్ళి రాష్ట్రం అభివృద్ధి కి తోడ్పాడాలని కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులుగా ఎన్నికైన తమ పూర్వ విద్యార్థులైన వంశీకృష్ణ, ఉమారాణిలను కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయిన తమ మరో పూర్వ విద్యార్థి రాజారం గ్రామ సర్పంచి గుర్రం విజయ్ కుమార్ ను కూడా ఈ సందర్భంగా సభాముఖంగా అభినందించారు. అనంతరం విద్యార్థినులు, విద్యార్థులు చేసిన నృత్యాలు, స్కిట్లు ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు**
**ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం**
**ఆసుపత్రికి తరలింపు**



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల



జిల్లా కేంద్రానికి సమీపంలోని నూకపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది.జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆటో డ్రైవర్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికుల కథనం ప్రకారం జగిత్యాల పట్టణం నుండి నూకపల్లి గ్రామానికి ఒక ఆటో వెళ్తుండగా, కరీంనగర్ వైపు నుండి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు నూకపల్లి వద్ద అత్యంత వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది.బస్సు ఢీకొన్న ధాటికి ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది డ్రైవర్ ఆ క్యాబిన్‌లోనే చిక్కుకు పోయి తీవ్ర రక్తస్రావానికి గురయ్యాడు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుడిని కాపాడాల్సిన బస్సు డ్రైవర్,బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. బస్సును అక్కడే నిలిపివేసి ఘటనా స్థలం నుండి పరారయ్యారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని,ప్రమాదం జరిగిన తర్వాత డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు.ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని గ్రామస్థులు,ఇతర వాహనదారులు మానవత్వంతో స్పందించారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి,ఆటోలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను అతికష్టం మీద బయటకు తీశారు.ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి, అత్యవసరంగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మెట్‌పల్లి వార్త

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

**మెట్ పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండు వేసవిలో వచ్చే ప్రయాణికులకు, పనుల నిమిత్తం మెట్ పల్లి కి వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రజలకు చల్లని త్రాగునీరుని అందించారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ర్యాగల్ల వేలేశ్వర్ మాట్లాడుతూ... సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రానికి ప్రతిరోజు సుమారు వెయ్యి లీటర్ల చల్లని తాగునీరుని అందిస్తున్నామన్నారు. మండే వేసవిలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు చల్లని తాగునీరు అందించే ఉద్దేశంతో సేవ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, శేషశయన, లింబాద్రి, భూమేశ్వర్, ప్రవీణ్, సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో హమాలీలకు ఇబ్బంది కలగకుండా మజ్జిగ పంపిణీ

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్లో పనిచేసే హమాలీలకు, జాడు, దడువాయి కూలీలకు, మార్కెట్కు వచ్చే రైతులకు ఎండాకాలంలో ఇబ్బంది కలగకుండా మజ్జిగ పంపిణీ చేసినట్లు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కూలీలకు, రైతులకు మజ్జిగ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పుల్లూరు నవీన్, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఆపరేటర్ సతీష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ఆరోగ్యశాఖ సంయుక్తంగా మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పట్టణ వైద్యశాలలో ప్రజా ఆరోగ్య సమస్యలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్, హెచ్.ఒ. డి డాక్టర్ సి నిర్మల, డా, శ్రీదేవి, డా విజయ్ పటేల్, డా ప్రీతిస్వరూప్, డా డి డేవిడ్ లు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య సమస్యల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సరిత మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయవిజ్ఞానంతో పాటు న్యాయ సహాయాన్ని అందించడంలో న్యాయ సేవ సంస్థల చట్టం ఏర్పాటై ఉన్నదని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు




చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు . ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహరెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదిశ్రీనివాస్‌ను కలిసి అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో గూడెం గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం వేములవాడ శాసన సభ్యులు అదిశ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం అదిశ్రీనివాస్ కు శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యురాలు కుర్రసావిత్రి మాట్లాడుతూ గూడెం గ్రామములో వృద్దులకు అన్నం పెట్టాలనే ఉద్దేశముతో స్థాపించిన అన్నపూర్ణ ఫౌండేషన్ కు ఎవరైనా దాతలు, చేయూత నిచ్చి వృద్ధులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఫౌండేషన్ సభ్యులు బొప్పపద్మ, బొప్ప విజయ, మద్దివేని స్వరూప, పిల్లలమర్రి రమ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌ని సన్మానించిన జిల్లా ప్లంబర్ యూనియన్

సిరిసిల్లటౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దార్ల సందీప్ ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి మాదాసు దేవరాజు, ఉపాధ్యక్షులు సలీం పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ

ప్రభాతవార్త చందుర్తి:

మాజీ మంత్రి వర్యులు, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ని మంగళవారం చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య కలిశారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామలలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరెందుకు మొగ్గు చూపుతున్నా సందర్భంగా జగిత్యాలలో జీవన్ రెడ్డి ఇంటికి పెంటయ్య తన అనుచర వర్గంతో కలిశారు. బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని జీవన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల కేంద్రములో ఇటీవలే అప్పుల బాధతో ఉరివేసుకుని మృతి చెందిన మారెల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మంగళవారం పరామర్శించారు. ముస్తాబాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున 10 వేల రూపాయలను శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు.

## అతివేగంతో ఆటోను ఢీకొట్టిన కారు

ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ దుర్మరణం

ఉపాధ్యాయురాలికి తీవ్ర గాయాలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రాజీవ్ రహదారిపై అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మంగళవారం తెల్లవారు జామున గోదావరిఖని డిగ్రీ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఎండీ ఇస్మాయిల్ (40) అక్కడికక్కడే మృతి చెందారు. వన్ టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. రామగుండం ముబారక్ నగర్ కు చెందిన ఇస్మాయిల్ తన ఆటోలో ఎన్టీపీసీ నుండి గోదావరిఖని బస్టాండ్ వైపు వెళ్తున్నారు. ఆటోలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బిజిలీ రాధ ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో కళ్యాణ్ నగర్ కు చెందిన బొంకూరి పవన్ కుమార్ తన మిత్రులు చిరంజీవి, రాజేష్‌లతో కలిసి స్విఫ్ట్ డిజైర్ కారులో హైదరాబాద్ నుండి వస్తూ, ఆటోను వెనుక నుండి బలంగా ఢీకొట్టారు. ఈ ధాటికి ఆటో, కారు రెండు రోడ్డుపై బోల్తా పడ్డాయి. ఆటో నడుపుతున్న ఇస్మాయిల్ తల రోడ్డు పక్కన ఉన్న డివైడర్ కు బలంగా తగలడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మరణించారు. ఆటోలో ఉన్న బిజిలీ రాధకు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు. కారులో ఉన్న పవన్ కుమార్, చిరంజీవి, రాజేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతి చెందిన ఇస్మాయిల్ కు భార్య ,ఇద్దరు కూతుర్లు ఉండగా, మృతిని సోదరుడు ఎండీ.ఇబ్రహీం ఇచ్చిన పిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి పవన్ కుమార్‌పై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

చందుర్తి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్ర పాటించాలని చందుర్తి మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ లో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సిరిసిల్ల నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు, చార్టులు, పేపర్ ప్రజెంన్ల ద్వారా విద్యార్థులకు విషయాలను స్పష్టంగా చూపించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి, ఆసక్తిగా కార్యక్రమాన్ని తిలకించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు కాపిల్ల నరేష్, మమత, స్వప్న, హేమ, జ్యోతి, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళన సన్నాహక సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని కందికట్కూరు గ్రామంలోఖండ జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం హిందూ సమ్మేళన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్ ఉపస్థితి అయి మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఉప మండలంలోని ఎనిమిది గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలోహిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులుగా కందికట్కూరు గ్రామానికి చెందిన వటపురి నరేందర్, వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట శ్రీకాంత్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోసమితి సభ్యులు చల్ల సాగర్, రాములు, చంద్రశేఖర్, అనిల్, కిషన్, ముత్తవ్వ, తిరుపతి, శ్రీనివాస్, నాగరాజు, మహేష్, కమలాకర్ రావు, మల్లయ్య, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో టీబీ ముక్త్ భారత్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా పలువురికి ఎక్స్రే కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి రజిత ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. 95 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్స్రేలు తీశారు. వైద్యాధికారి అభినయ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, సి హెచ్ ఓ రమేష్, టీబి సూపర్వైజర్ మహిపాల్, గంగాధర్, టెక్నీషియన్ బాలు లతోపాటు ఎమ్మెల్ హెచ్ పీ లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమి కొనుగోలుకు ఆర్థిక సహాయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మసీద్ అనుబంధ భూమి కొనుగోలు కు నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన మంగళవారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మరియు కమిటీ సభ్యులకు అందించారు. మసీద్ భూమి కొనుగోలుకు గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం అందజేయడం మతసామరస్యానికి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభినందించారు. మస్జిద్ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కళ్యాణ్ కుమార్, చంద్రయ్య, గ్రామస్తులు రత్నాకర్ , బాలనర్సు, శ్రీనివాస్, ఏడబోయిన అనీల్, ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ఆసిఫ్, కోశాధికారి సమీర్, సభ్యులు హెదుల్ హుస్సేన్, అహ్మద్ హుస్సేన్, జహీర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అందరి కృషితో లోకదాలత్ విజయవంతం

**-జిల్లా జడ్జి రత్న పద్మావతి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయడం తోనే లోకు అదాలత్ విజయమంతమైందాన్ని జిల్లా జడ్జి రత్న పద్మావతి పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలో ఇటీవల నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందించారు.ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు.గత మార్చి 28, శనివారం నాడు నిర్వహించిన ఈ మెగా లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో మొత్తం 3,034 కేసులు పరిష్కారమయ్యాయని జడ్జి తెలిపారు.పోలీస్ యంత్రాంగం,బార్ అసోసియేషన్ ,కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని ఆమె కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ "కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగడం వల్ల కక్షిదారులకు సమయం, ధనం వృథా అవుతాయి. ఇలాంటి తరుణంలో రాజీ మార్గమే రాజ మార్గం అని నమ్మి,ఉభయ పక్షాల మధ్య సయోధ్య కుదిర్చి,రికార్డు స్థాయిలో 3,034 కేసులను పరిష్కరించడం అభినందనీయమని పోలీసు యంత్రాంగం,బార్ అసోసియేషన్ కోర్టు సిబ్బంది సమన్వయంతో, బాధితుల ఇళ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించడం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు లోక్ అదాలత్ అనేది కేవలం కేసుల ముగింపు మాత్రమే కాదు, రెండు వర్గాల మధ్య శాంతిని నెలకొల్పే ఒక గొప్ప వేదిక అని.భవిష్యత్తులో కూడా ఇదే చిత్తశుద్ధితో ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో భాగస్వాములు కావాలి" అని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు జిల్లా జడ్జి నారాయణ,లీగల్ సెల్ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, మేజిస్ట్రేట్లు లావణ్య,నికిషా,డిఎస్పి రఘు చందర్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పైసా అడిగినా కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరిక**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా లేదా డబ్బులు ఆశించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్డులకు సంబంధించిన వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకూడదని, పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా జరగాలని ఆదేశించారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్యులు సమయానికి హాజరు కావాలని, ఖాళీగా ఉన్న పోస్టులను అవుట్‌సోర్సింగ్ విధానంలో త్వరగా భర్తీ చేయాలని ఆదేశించారు.

## ఇందిరానగర్ కాలనీలో సబ్ రేషన్ షాపు ప్రారంభం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో సబ్ రేషన్ కేంద్రాన్ని మంగళవారం కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఈ రేషన్ షాపు సబ్ సెంటర్ ద్వారా సుమారు 100 మంది లబ్ధిదారులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు



కొండూరి రాజేష్, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి వినోద్ రెడ్డి, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, పర్లపల్లి అఖిల్, చిలువేరి శ్రీనివాస్, దుబ్బాక రాధ, మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, నాయకులు లింగాల అజయ్, నరేందర్, సురుగు శంకర్, కొత్తూరి సతీష్, రాజేందర్, రంజిత్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రతి యువకుడి బాధ్యత

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



రక్తదానం ప్రతి యువకుడు బాధ్యతగా తీసుకోవాలని ఐతరాజుపల్లి యువ నాయకుడు,వైకే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని ఫ్లోరేట్స్ పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బేబీ ఆఫ్ రమ్య అనే 56 రోజుల చిన్నారికి అరుద వీ నెగటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని సమాచారం అందడంతో వెంటనే స్పందించిన సాయికిషోర్ గౌడ్, కరీంనగర్‌లోని మైత్రి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి చిన్నారి ప్రాణాలను కాపాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణదానం చేయడమేనని అన్నారు.సమాజంలో రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. అవసర సమయంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, సాయికిషోర్ గౌడ్ ఇప్పటివరకు 33 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సేవను గుర్తించి వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్, గౌరవ సలహాదారులు విజేందర్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు,పలువురు అభినందించారు.

## కార్మికుడి కుటుంబానికి రూ.30లక్షల పరిహారం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు మరణించిన సింగరేణి అవుట్‌సోర్సింగ్ కార్మికుడు టాగూర్ సునీల్ కుటుంబానికి రూ.30 లక్షల రూపాయల పరిహారం అందించారు. మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఈ పరిహార పత్రాలను అందజేశారు. విధుల్లో ఉండగా అకాల మరణం చెందిన సునీల్ కుటుంబానికి కోర్టు ఆదేశాల ప్రకారం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఈ సాయం అందించారు. మృతుని తల్లి టాగూర్ కలవతికి 7.50 లక్షల రూపాయలు, కుమార్తె టాగూర్ దీక్షి తకు 11.25 లక్షల రూపాయలు, కుమారుడు టాగూర్ అంకిత్‌కు 11.25 లక్షల రూపాయల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సింగరేణి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, రెవెన్యూ అధికారి కుమారస్వామి పాల్గొన్నారు. అకాల మరణం చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అధికారులు హామీ ఇచ్చారు.



# జగిత్యాల వార్త



## ముమ్మరంగా గాలికుంటు నివారణ ఉచిత టీకాల కార్యక్రమం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు నిర్వహించే 26వ విడత ఉచిత టీకాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పశువులకు టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా పొలాస వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని పేర్కొన్నారు.ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడం,నోటిలో పొక్కులు ఏర్పడటం, విపరీతంగా సొంగ కార్చడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. దీనివల్ల పశువులు మేత మేయలేక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు.రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే ముందస్తుగా తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 216 తెల్ల పశువులకు, 262 గేదెలకు మొత్తం 478 పశువులకు సిబ్బంది టీకాలు వేశారు.కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు విశాల్, నరేష్,జ్యోతి, కార్యాలయ సిబ్బంది రాములు,రాజు, గంగయ్య,వెంకటమ్మ గ్రామ సర్పంచ్ రెడ్డి రత్న,ఉప సర్పంచ్ గుంటి రవి స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చొద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం అనంతరం సంగ అంజయ్యకు సబ్సిడీ ద్వారా అందిన వరి గడ్డి కట్టలు కట్టే యంత్రాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించి యంత్రం పనితీరును పరిశీలించారు. తదుపరి వరి కోత పూర్తయిన పొలాన్ని సందర్శించిన ఆయన, వరి కొయ్యలను కాల్చవద్దని రైతులను హెచ్చరించారు. కాల్చడం వల్ల నేల సారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. వాటిని భూమిలో కలిపి దున్నడం ద్వారా నేల ఉర్వరత పెరుగుతుందని సూచించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ మంచి ఆదాయం సాధ్యమని వివరించారు. పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాబోయే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని డిమాండ్ ఉన్న పంటలు, వరి సన్న రకాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేష్, ఏఈఓ తేజస్విని, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల ఏఈఓలు రాజేష్, గ్రీష్మ, శ్రీలత, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రేపు స్వర్గీయ ముద్దసాని విగ్రహావిష్కరణ

వీణ వంక,ప్రభాత వార్త:

రేపుకరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం సదాశివపల్లి లో వీణ వంక మండలము మామిడాలపల్లి వాస్తవ్యుడు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతుందని,దీనికి దామోదర్ రెడ్డి అభిమాన నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని వీణవంక మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంగాడి తిరుపతి రెడ్డి మంగళవారం తెలిపారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ లో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్ నగర్ లోని



తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 , కోతి రాంపూర్ లోని (సవరన్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపై విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

## ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఈవియం గోదాం వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహ్నిచాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లక్షి ్మ కిరణ్ పోలీస్ గార్డ



లను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం అదరపు కలెక్టర్ లక్షి ్మ కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటిక ప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది,పాల్గొన్నారు.

## శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు భూమి కేటాయింపు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

విద్యా విస్తరణకు దోహదపడే విధంగా హుస్నాబాద్ ఉమ్మాపూర్ గ్రామ సమీపంలోసర్వే నెంబర్ 132/1లో 36 గుంటల భూమిని శాతవాహన యూనివర్సిటీ సాంకేతిక కళాశాలకు,రెవెన్యూ అధికారులు కేటాయించి, ఉత్తర్వులు పంపినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు..ఈ భూమిలో నూతన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కళాశాలతో హుస్నాబాద్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి వస్తుందని, విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుందని, యువతకు మెరుగైన విద్యావకాశాలు

## ఆరోగ్య సమాజం నిర్మితమవ్వాలి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ

*కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త :*

వ్యాధులు లేని ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష ్యంగా పని చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జెండా ఊపి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ



అవగాహన ర్యాలీ ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఈ సంవత్సరము “ఆరోగ్యం కోసం మనమంతా కలిసి శాస్త్రీయ ఆధారంతో నిలబడదాం“ నినాదంతో జరుపుకుంటున్నామన్నారు. తల్లి,బిడ్డల ఆరోగ్యంను ప్రభుత్వము ప్రజలు బాధ్యతగా స్వీకరించడంతో సుస్థిర, సంపన్న, భవిష్యత్తు నిర్మాణానికి, నాంది పలుకుతుందన్నారు. స్త్రీ సురక్షి త గర్భధారణ, నాణ్యమైన ప్రసూతి పొందడం ప్రతి స్త్రీ యొక్క ప్రాథమిక హక్కు అని, ఆరోగ్యంగా ఉన్న స్త్రీ ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు. అత్యున్నత ఆరోగ్య వైద్య సేవలు అందుబాటులో ఉంచినప్పుడు భారతదేశం యొక్క మాతృ మరణాల రేటు 97 కంటే, తెలంగాణలో 43 కంటే, శిశు మరణాల రేటు భారతదేశంలో 35 కంటే, తెలంగాణలో 21 కంటే గణనయంగా తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్యాధికారి డా.సుధా, డా.ఉమాశ్రీ,డా.సాజిదా, డిప్యూటీ డిఎంహెచ్వో డా.రాజగోపాల్, డా.సన జవేరియా, డెమో శ్రీనివాస్, ఏఓ రాజగోపాల్ , హెల్త్ ఎడ్యుకేటర్ కైక, డిపిఎం స్వామి, పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త :*

వైద్య సిబ్బంది ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ,మన్ననలు పొందాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్సేన్‌పురలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. వైద్య సేవల కోసం వచ్చినవారితో నేరుగా మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. హాస్పిటల్స్ సిబ్బంది పనితీరు, ల్యాబ్ లు, పరీక్షలు, మందుల పంపిణి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సాహించాలన్నారు.వైద్య సిబ్బంది ఓర్పుతో సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఎంహెచ్ఎన్ పీఓ సనా, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## న్యాయవాదుల సహకారంతో కేసుల సత్వర పరిష్కారాలు

## జిల్లా జడ్జి ఎస్ శివకుమార్

*కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:*

న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్తామని,న్యాయవాదుల సహకారంతో కేసుల సత్వర పరిష్కారానికి తమ వంతు కృషి ఉంటుందని, న్యాయవాదులు తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. బార్ అసోసియేషన్



అధ్యక్షుడు గడ్డం లక్ష ్మణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో న్యాయమూర్తులతో అసోసియేషన్ నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమాన్ని మంగళవారం కరీంనగర్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా జడ్జి తో పాటు ఇతర న్యాయ మూర్తులకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం లక్ష ్మణ్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులకు తమ సహకారాన్ని అందించాలన్నారు. న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి తో పాటు ఇతర న్యాయమూర్తులు అసోసియేషన్ నూతన కార్యవర్గాని కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు,అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్‌కి అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

అల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థిని జి. శ్రీవైష్ణవి ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ ఉద్యోగానికి ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్ఫోసిస్ ఎన్ఈజీ2026 నియామక ప్రక్రియలో భాగంగా మార్చి లో నిర్వహించిన అర్హత పరీక్షలలో విజయం సాధించినట్టు తెలిపారు. దాదాపు 750 మంది అభ్యర్థుల్లో 7గురు ఎంపికయ్యారని, అందులో శ్రీవైష్ణవి నిలవడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్,



అప్టిట్యూడ్, టెక్నికల్ శిక్షణ, మాక్ ఇంట ర్వ్యూలు కాలేజీలో నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ సంద ర్భంగా టాస్క్ కోఆర్డినేటర్ జి. గంగా ప్రసాద్, ప్రిన్సిప ల్ ,అధ్యాపకులు తదితరులు విద్యార్థినిని అభినం దించారు.

## విజ్ఞానంతో నిలబడదాం: ఐఎంఏ పిలుపు

*కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త :*

ఆరోగ్యం కోసం కలిసికట్టుగా, విజ్ఞానంతో నిలబడదామనే ఇతివృత్తంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డా.ఆకుల శైలజ, డా.ఎన్.మహేష్ బాబులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఐఎంఏ జిల్లా శాఖ, లైఫ్ లైన్, సన్‌రైజ్ ఆసుపత్రుల సంయుక్త సహకారంతో కళాశాల విద్యార్తినీలకు ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచడంలో శాస్త్రీయ సహకారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఖివన్ హెల్త్ఖి విధానంపై గట్టిగా దృష్టి సారిస్తే ఆరోగ్య లక్ష్యాలను ఆచరణలోకి తీసుకురావడం సులభం అన్నారు. అవసరమైన శాస్త్రీయ విధానాలు, బహుళపక్ష సహకారం రెండింటినీ ఈ ప్రచారం ప్రముఖంగా చూపిస్తుందన్నారు. “స్టాండ్ విత్ సైన్స్“ ద్వారా ప్రపంచవ్యాప్త చర్చలో పాలుపంచుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజలను ఈ ప్రచారంలో భాగస్వామ్యం చేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి డా.వి.నీలిమ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ,వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ లతో కలిసి వావిలాల గ్రామంలో సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరి ఆరోగ్యం మన అందరి బాధ్యత,ఆరోగ్యపు అలవాట్లు సిరిసంపదకు తొలి మెట్లు,నేటి ఆడపిల్ల రేపటి అమ్మ, ఆడపిల్లలు దేశానికి గర్వ కారణం,వ్యాధి నిరోధక టీకాలు పిల్లల పాలిట వరాలు,బాల్య వివాహాలు చట్టరీత్యా నేరాలు,ఎండలోకి వెళ్ళవద్దు వడదెబ్బకు గురి కావొద్దు,సరదా సరదా సిగరెట్టు నరకానికి తొలిమెట్టు,త్రాగే నీరు సురక్షి తమైతే మనము సురక్షి తమే వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక,మానసిక ఆరోగ్యం, వ్యాధి నివారణపై అవగాహన కల్పించడంతో పాటు “ఆరోగ్యమే మహాభాగ్యం“ అనే నినాదంతో, పౌష్టికాహారం, వ్యాయామం, పరిశుభ్రత ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన అలవాట్లు తక్కువ ఉప్పు,వ్యాయామం ప్రోత్సహించడం, వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు.శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును పెంపొందించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ, సర్పంచ్ కొండా అర్జున్, ఉప సర్పంచ్ చేపూరి సతీష్, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ప్రిన్సిపాల్ సిద్ధూ జర్జ్, బీనా, ఫార్మాసిస్ట్ రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, రేష్మ అంగన్వాడీ టీచర్, సుమలత, మణి, రమ, పుష్పలత, మల్లేశ్వరి, లక్షి ్మ ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డు రద్దుకు కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు వినతి పత్రం..

### హైద్రాబాద్ తరలివెళ్లిన మున్సిపల్ పాలకవర్గం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిర్సపల్లి-హుజురాబాద్ గ్రామాల మధ్యన ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డు నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, ప్రజలు గత 17 రోజులుగా ఆందోళనలు చేపడుతున్నారని ప్రజలను మనోభావాలను గుర్తించి హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు నిర్మాణం ప్రతిపాదన తక్షణమే రద్దు చేయాలంటూ మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, ఐక్య సంఘాల నేతలు వేల్పుల రత్నం సిర్సపల్లి గ్రామ సర్పంచ్ రామారావు మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట్రాజం, మరో వందమంది నాయకులు ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేసారు. వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెత్త, చెదారం, వ్యర్థ పదార్థాలను హుజురాబాద్‌కు తరలించడం వల్ల ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డు నిర్మాణం వల్ల ఈ ప్రాంత అనేక గ్రామాల ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటారని వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తక్షణమే ప్రజల విజ్ఞప్తులను మన్నించి రద్దు చేసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రాన్ని చదువుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సానుకూలంగా స్పందించి, ఇప్పటికే ఈ విషయాన్ని ప్రణవ్ తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ప్రజల అభీష్టం మేరకే మసలుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన అనంతరం ఓడితల ప్రణవ్ మీడియాకు వెల్లడించిన ప్రకటనలో అనేక విషయాలు వెల్లడించారు. డంపింగ్ యార్డు నిర్మాణం రాజకీయ అంశం కాదని, పరిసర ప్రాంతాల ప్రజలకు

సంబంధించిన అంశమని, ప్రజల విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే సానుకూల ప్రకటన చేయాలని జెఎసి నాయకులు కోరిన విధంగా ఈ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి డంపింగ్‌యార్డును ఖచ్చితంగా తరలిస్తామని ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చినట్లు ప్రణవ్ పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, హుజురాబాద్ పట్టణ, సిర్సపల్లి గ్రామాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదని డంపింగ్ యార్డు ప్రతిపాదన రద్దు అవుతుందని ఓడితల ప్రణవ్ స్పష్టం చేసారు. ఆయన వెంట కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, జెఎసి నేతలు, మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ వెంకట్ ను...కలిసిన మండల కాంగ్రెస్ నేతలు.

**వీణవంక, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట నర్సింగ రావు



ను మంగళ వారం వీణవంక మండల మాజీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, యువ నాయకులు రంజిత్ రెడ్డి,అనిల్ రెడ్డి,బాబాజీ ,నాగరాజు, మడ్డి కిషోర్ లు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి, అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి కల్యాణం సందర్భంగా ఇవ్వబడిన తలంబ్రాలు,తీర్థ ప్రసాదాలు, వారి చిత్రపటం అందజేశారు.అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సగరులకు భూమి కేటాయించాలని..... మంత్రి పొన్నం వినతి.

**వీణ వంక ,ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో సగర సంఘ భవన నిర్మాణ కోసం స్థలం కేటాయించాలని రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళ వారం కరీంనగర్ లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ,జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసులు వినతి పత్రం అందజేయగ,ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కు సిఫారసు చేసినట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు.అనంతరం మంత్రి వారి తో మాట్లాడుతూ సగరు ల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## అదనపు కట్నం కోసం పెళ్లికొడుకు పరారీ..

**పెళ్లికి రెండు రోజుల ముందు వరుడు కనిపించకుండా పోయాడు..**

**వరకట్నం రూ.26 లక్షలు, అదనంగా రూ.9 లక్షలు డిమాండ్.**

**.పురుగుల మందు డబ్బాతో అబ్బాయి ఇంటి ముందు అమ్మాయి కుటుంబం బైఠాయింపు.**

**.కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్ మండలంలో అదనపు కట్నం కోసం పెళ్లికొడుకు పరారీ ఘటన కలకలం రేపింది. మార్చి 6వ తేదీన జరగాల్సిన పెళ్లికి రెండు రోజుల ముందే వరుడు కనిపించకుండా పోయాడని పెళ్లి కూతురు తండ్రి



పొన్నాల రాజయ్య తెలిపారు.ఎల్కతుర్తి మండలం దండపల్లి గ్రామానికి చెందిన పొన్నాల రాజయ్య కుమార్తెకు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన వీరబోయిన రాజయ్య చిన్నకుమారుడు కిరణ్‌తో వివాహం నిశ్చయమైంది.వరకట్నంగా రూ.26 లక్షలకు పెద్దమనుషుల సమక్షంలో ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 21, న ఎంగేజ్‌మెంట్ సమయంలో రూ.10 లక్షలు అప్పగించి, అందరి సమక్షంలో మార్చి 6న, పెళ్లికి లగ్నపత్రిక రాసుకోవడం జరిగినది అని తెలిపారు.పెళ్లి సమయం దగ్గరపడుతున్న వేళ వరుడు కుటుంబ సభ్యులు అదనంగా రూ.9 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అంత మొత్తాన్ని ఇవ్వలేమని అమ్మాయి కుటుంబ సభ్యులు చెప్పడంతో పెళ్లికి రెండు రోజుల ముందు వరుడు పరారైనట్లు ఆరోపించారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైనట్లు పొన్నాల రాజయ్య తెలిపారు. అబ్బాయి తల్లిదండ్రులే తమ కుమారుడిని దాచిపెట్టి అదనపు కట్నం కోసం పెళ్లిని నిలిపివేశారని అమ్మాయి కుటుంబ సభ్యులు ఆరోపించారు.పెళ్లి ఆగిపోవడంతో తమ పరువు పోయిందని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పురుగుల మందు డబ్బాతో అబ్బాయి ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

## పారిశుద్ధ కార్మికులతో ప్రత్యేక సమావేశం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

జమ్మికుంట పట్టణ పారిశుద్ధ కార్మికులతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్మేన్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ప్రజలు నిద్ర నుండి మేల్కొనేలోపు వెళ్లి వారి ఇంటిముందు రోడ్డు, డ్రైన్, చెత్త సేకరించే వాహనాలతో బయల్దేరి శుభ్రపరిచే మనం ప్రజలతో మమేకమై పనిచేసుకోవాలన్నారు. ఎవరికి కేటాయించిన వార్డులో వారు సమయానుకూలంగా తమ తమ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. స్థానిక కౌన్సిలర్ కు అందుబాటులో ఉండాలని, ప్రస్తుత ఎండా కాలంకు అనుగుణంగా ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మీ ఆరోగ్యం విషయంలో మీరు బాధ్యతగా ఉంటూ పట్టణాన్ని సుందరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, శ్రీకాంత్, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తా

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎల్లమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుడి వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను, కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్, పాగాల శ్రీకాంత్, మంథని నర్సింగ్, తిర్రి శ్రీలత రాజేందర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ ఎల్లమ్మ గుడి వద్ద గౌడ సంఘం కులస్తులు తనను, తన తోటి కౌన్సిలర్లను సన్మానించడం సంతోషకరమని అన్నారు. వారు కోరిన మేరకు ఎల్లమ్మ గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణరావుతో మాట్లాడి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘం అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తను గుర్తించి మున్సిపల్ చైర్మన్ చేయడం విజయరమణరావు నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. కష్టపడ్డ



వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. తిలక్ నగర్ కు చెందిన నలుగురు కౌన్సిలర్లను గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తుడూరి చంద్రమౌళి గౌడ్, తిర్రి సుధాకర్ గౌడ్, రేగుంట సురేష్ గౌడ్, భూషణవేన వేణు గౌడ్, శంకరయ్య గౌడ్, రేగుంట ప్రభాకర్ గౌడ్, తిర్రి సమ్మయ్య గౌడ్, రేగుంట రమేష్ గౌడ్, భూషణవేన రాజయ్య గౌడ్, కాయల శ్రీనివాస్ గౌడ్, తిర్రి రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా స్పోర్ట్స్ మీట్

విద్యార్థుల ప్రతిభకు వేదికగా వైభవంగా కార్యక్రమం

సామాజిక అంశాలపై ఆలోచింపజేసిన నృత్య ప్రదర్శనలు




**గోదావరిఖని ,ప్రభాతవార్త:**స్థానిక చంద్రశేఖర్ నగర్‌లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్‌లో మంగళవారం కల్చరల్ మరియు స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఆథర్ సండే సమ్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పారిశ్రామిక ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ అనేక ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చెట్ల సంరక్షణ, మత్తు పదార్థాల నివారణ, రైతుల కష్టాలు వంటి సామాజిక అంశాలపై నృత్య రూపకాల ద్వారా సందేశాలు అందించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ కౌటాం సతీష్, 46వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు, పాఠశాల డైరెక్టర్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ ఊర సమ్మి రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు పరుపాటి అంజిరెడ్డి, అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి, కార్యదర్శి కొత్త శ్రీనివాస్ రెడ్డి, వాక్ చైర్మన్ మొక్క రాజయ్య, ఏఐజి హాస్పిటల్ న్యూరో సర్జన్ డా. కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలా తీర్చిదిద్దుతా



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణారావు అన్నారు.మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 10వ వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గర్రెపల్లి పిహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు బీమా తరహాలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అద్దంలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పట్టణంలో కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ, ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్మించిన బీటీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.అర్హులైన అందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. అయితే ఇప్పటికే మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంటనే సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్లు చింతల రాజు, గరిగే శోభారాణి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ అధికారులు, గర్రెపల్లి పిహెచ్‌సీ వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలకు న్యాయం చేయాలి

ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందజేసిన రెండవ ఏఎన్ఎంలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**రెండవ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు రెండవ ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో అధిక పనిభారంతో విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో భాగస్వామ్యమవుతూ రాత్రింబవళ్లు పనిచేస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.గతంలో తమ సమస్యలపై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ప్రతిపక్ష నాయకునిగా హాజరై న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ



విప్‌గా ఉన్నందున, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే న్యాయం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మీరు సన్నిహితులని, మీ ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రెండవ ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి వార్త



## మే నెలలో మెగా జాబ్ మేళాల నిర్వహణ

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే నెలలో మెగా జాబ్ మేళాల నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి టాస్క్, డీఈఈటీ, జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు సమన్వయంతో పని చేసి జాబ్ మేళాలను నిర్వహించాలని కోయ శ్రీ హర్ష సూచించారు. మే 1 నుండి 13 వరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలలో, మే 14 నుండి 24 వరకు ఇతర ప్రాంతాలలో మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, టాస్క్ సెంటర్ అధికారి కౌసల్య, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి అండర్ బ్రిడ్జ్ వద్ద సమస్యలను వెంటనే పరిష్కరించాలి

రైల్వే ఏడీఈఎన్ అధికారికి కొత్తపల్లి గ్రామ పంచాయతీ వినతి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం కొత్తపల్లి అండర్ బ్రిడ్జ వద్ద సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రామగుండం రైల్వే ఏడీఈఎన్ అధికారికి కొత్తపల్లి గ్రామ పంచాయతీ అధికారులు వినతిపత్రం అందజేసింది. మంగళవారం రామగుండం రైల్వే ఏడీఈఎన్ అధికారికి కొత్తపల్లి గ్రామ పంచాయతీ అధికారులు వినతిపత్రం అందించారు. కొత్తపల్లి వద్ద ఉన్న ఎల్ సీ



నంబర్ 36 అండర్ బ్రిడ్జ వద్ద అనేక సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, వాహనదారుల రాకపోకలకు కీలకమైన ఈ అండర్ బ్రిడ్జ వద్ద సరైన సూచిక బోర్డులు లేకపోవడం, త్రాగునీటి పైపులైన్లు దెబ్బతినడం, విద్యుత్ లైన్లు సరిగ్గా లేకపోవడం వల్ల సమస్యలు తీవ్రంగా మారాయని పేర్కొన్నారు. అదేవిధంగా బ్రిడ్జ క్రింద నీరు నిల్వ ఉండటం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అక్కడ రేడియం లైట్లు, ప్రమాద సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. బ్రిడ్జ పై భాగంలో ఇరువైపుల ఇళ్లకు వెళ్లేందుకు సరైన అప్రోచ్ రోడ్లు లేకపోవడం, అలాగే గ్రామంలోకి వెళ్లే దారిని విస్తరించి చౌరస్తాగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ బోర్డువేల్ దెబ్బతినడంతో కొత్త బోర్డువేల్ ఏర్పాటు చేయించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా బొజ్జ వెంకటేశ్వర్లు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



స్వర్ణకార సంఘం నూతన మండల అధ్యక్షుడిగా మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బొజ్జ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి రాజమౌళి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం కాల్వ శ్రీరాంపూర్ బ్రహ్మంగారి గుడి ఆవరణలో జరిగిన మండల స్వర్ణకార సంఘ సభ్యుల సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వర్ణకార సంఘం బలపేదానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగు శ్రీనివాస్ రామోజీ రాజు జిల్లా సంఘం తరఫున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు

# ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకన భత్యాలు పెంచాలి

ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ధరూర్ లోని మోంట్ కార్మెల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకన కేంద్రం వద్ద టిటిజెఏసి యుఎస్పిసి జాక్టో రాష్ట్ర శాఖల పిలుపుమేరకు 2025 లో నిర్వహించిన ఎస్ఎస్సి మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని అక్టోబర్ 2024 లో నిర్వహించిన కుల గణన సర్వే కు సంబంధించిన రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని గత ఏడు సంవత్సరాలుగా ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యునరేషన్ పెంపు జరగలేదు అదే సమయంలో 10వ తరగతి మూల్యాంకన బత్యం కనీసం 50 శాతం పెంచాలని ఈ సంవత్సరం లో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం జిల్లా విద్యాధికారి రాము గారికి వినతి పత్రం




అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయిని పెల్లి ఆనంద్ రావు, బైరం హరి కిరణ్, తిరుకోవెల్ శ్యాంసుందర్, యాల్ల అమర్నాథ్ రెడ్డి, గంగ నరసయ్య, తుంగూరి సురేష్, ఎన్నం రామరెడ్డి, బోగ రమేష్, భూమేష్ ,గుర్రం శ్రీనివాస్ గౌడ్, రామచంద్రం, గట్ల సంతోష్, జితేందర్ రెడ్డి, బన్న, విషప్రసాద్, వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

## కేరళ పాఠశాలలో అలరించిన విద్యార్థుల నృత్యాలు

మల్యాల/ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలోని కొత్తపేటలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి, అనంతరం వివిధ నృత్యాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ విజయన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు, కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## కోర్టు కానిస్టేబుల్ కిరణ్‌కు ప్రశంస పత్రం అందజేత

మల్యాల/ప్రభాతవార్త:



జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసుల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పాటుపడుతూ, ఉత్తమ సేవలందించినందుకు గాను మల్యాల పోలీస్ స్టేషన్ కు చెందిన కోర్టు కానిస్టేబుల్ అనసూరి కిరణ్ మంగళవారం జిల్లా న్యాయస్థానం ఆవరణలో మంగళవారం జరిగిన "సక్సెస్ మీట్" కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి రత్న ప్రభావతి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, అంతేకాకుండా, లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో సేవలందించిన పలువురు ఎస్ఐ లు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు (కోర్టు కానిస్టేబుల్) కు ప్రశంస పత్రాలు అందజేశారు, కాగా మల్యాల కానిస్టేబుల్ కిరణ్ కి ప్రశంస పత్రం పొందడం పట్ల మల్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## మల్యాల ఆరోగ్య కేంద్రంలో బాలికలకు అందుబాటులో హెచ్‌పివి టీకాలు

మల్యాల / ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్‌వీపి టీకాలు అందు బాటులో ఉన్నాయని డిప్యూటీ డిఎం హెచ్వో జైపాల్ రెడ్డి, మల్యాల వైద్యాధికారి మోనిక తెలిపారు, మంగళ వారం ఆరోగ్య కేంద్రంలో బాలికలకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, మల్యాల మండల జనాభాలో 14 నుండి 15 ఏళ్ల బాలికలు 900 మంది కి రెండు డోసులు టీకాలు అందజేయడానికి నిర్ణయించడం జరిగిందని , ఈ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్య రక్షణకు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందన్నారు,

## తక్కలపల్లి బీసీ కాలనీలో బోర్ వెల్ ఏర్పాటు

మల్యాల/ప్రభాతవార్త:




మల్యాల మండలంలోని తక్కలపెల్లి గ్రామంలో గల బీసీ కాలనీలో ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించేందుకుగాను ఫాతిమా నగర్ ఆటో రేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచి నీటి బోర్ వెల్ ను మంగళవారం సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు, ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్సా, ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ జిస్సాలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి కొరతను అధిగమించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, బోర్ వెల్ నీరు సద్వినియోగం చేసుకొని తద్వారా ఆరోగ్య వంతంగా జీవించాలని కోరారు ,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్షి ృనారాయణ, సొసైటీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సొసైటీ ప్రతినిధులు. మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాసరెడ్డి, రమేష్,రూప,స్రవంతి,మోనిక లు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

రామడుగు,ప్రభాతవార్త :



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో రామడుగు మండలం వెలిచాలలోని ఇటుక బట్టీల వద్ద ఉచిత వైద్య శిబిరంతో పాటు న్యాయ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని సంస్థ సభ్యులు పెరుక రంగయ్య, కిరణ్ కుమార్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, లేబర్ ఆఫీసర్ మొహమ్మద్ రఫీ,వెలిచాల గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగ రావు, న్యాయవాది బండపల్లి శ్రీధర్ లు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన ఇటుక బట్టీ కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎముకల వ్యాధి నిపుణులు, శిశువైద్యులు, కంటి వైద్యులు మానసిక వైద్య నిపుణులు వందలాది మంది కార్మికులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడమే కాకుండా కార్మికుల మానసిక ఒత్తిడిని తగ్గించడానికి సైకాలజిస్టుల ద్వారా ప్రత్యేక కౌన్సెలింగ్ అందించారు. వైద్య పరీక్షలతో పాటు కార్మికులకు ఉండాల్సిన చట్టపరమైన హక్కులు కనీస వేతనాలు భద్రతా నియమాలపై న్యాయ నిపుణులు అవగాహన కల్పించారు. ఏదైనా కష్టం వస్తే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు భరత్ రాజ్ హారిక,వినీత్,మాధురి, మొహమ్మద్ హారీస్, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

మల్యాల/ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనం కోసం మంగళవారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు, మంగళ వారం తెల్లవారు జామునుండే శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్‌లలో బారులు తీరారు, అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు,మరోవైపు నూతనంగా కొనుగోలు చేసిన వారు తమ వాహనాలకు పూజలు జరిపించుకున్నారు, ఆలయ అనుబంధ ఆలయ మైన శ్రీ బేతాళ స్వామివారి ఆలయంలో కూడా భక్తులు దర్శించుకున్నారు, దీంతో ఆలయంలో పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

## ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంబీబీఎస్ విద్యార్థులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ విద్యార్థులు.ఈ సందర్భంగా వారు ప్రథమ చికిత్స, పోషకాహారం, దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలు, శరీర అవయవాల పట్ల అవగాహన, సీ పీ ఆర్ పైన అవగాహన, అమ్మాయిల యొక్క ప్రత్యేక సమస్యల పైన ఇలా దాదాపుగా 27 అంశాల పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాల్ల అమర్ నాథ్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

జెఏసి జిల్లా చైర్మన్ నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ లోని రెవిన్యూ భవన్ కార్యాలయంలో టిజిఈజెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జగిత్యాల జిల్లా జెఏసి చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జేఏసీ జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు మరియు డిప్యూటీ కన్వీనర్ ఊకంటి అమరేందర్ రెడ్డి సమావేశంలో పాల్గొని ఉద్యోగ ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల ప్రధాన సమస్యలైన నూతన పి ఆర్ సి అమలు, పెండింగ్ బిల్లుల మంజూరు, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల విడుదల, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు, సిపియస్ రద్దు, పెండింగ్ డిఏ ల విడుదల, మరియు ఇతర సమస్యల గురించి కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర నాయకులకు వివరించి, ప్రభుత్వం ద్వారా త్వరగా పరిష్కారమ య్యేలా చూడాలని కోరినారు.

# కోడెలను పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా!!శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో!! ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు



సంరక్షించాలని సూచించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు ఆన్లైన్ లో దరఖాస్తులను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ చేసిన తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాలకు చెందిన 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు అర్హులైన రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి ప్రభాత వార్త :**

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినయోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఏఎంసీ పరిధిలోని డిసిఎంఎస్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్దతు ధర 2400ల రూపాయలు నిర్ణయించిందని, రైతులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అందుకే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కలిపిస్తూ ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇచ్చామని అలాగే రైతు రుణమాఫీ చేశామని, వ్యాసాయానికి కావలసిన పనిముట్లను కూడా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సాగునీటికి ఎల్లంపల్లి నీళ్లు కూడా అందించామని



అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ పుష్పలత, ఎస్ఐ మోతీరాం, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,గడ్డం శ్రీనివాస్ నాయకులు ఎర్రం గంగానర్సయ్య, తర్రె లింగం, పల్లి గంగాధర్, గడ్డం స్వామి, కేసిరెడ్డి నర్సారెడ్డి, సనుగుల గంగాధర్, అక్కినపెల్లి శ్రీనివాస్, కట్కూరి దాసు, ఎర్రం రాజలింగం మరియు వార్డు మెంబర్లు, అధికారులు, మార్కెట్ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ పరిధిలో 40 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పట్టణ అర్బన్ పరిధిలో 126 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను, అర్బన్ పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు 13లక్షల 60వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5లక్షల జీవిత భీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణ మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి సన్న



బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చరీలు పంపిణీ చేసిందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్ద ఉంచుకొని విద్యా విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నారని అన్నారు. పేదల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

–ఏ ఈ దివ్య – ధర్మారంలో పొలంబాట –ప్రజాబాట కార్యక్రమం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రైతుకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏఈ దివ్య పేర్కొన్నారు. మంగళవారం ఎన్పీడీసీఎల్ వేములవాడ సర్కిల్ పరిధిలో కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పొలంబాట, ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలు ఏమి ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని,



రైతులు వినియోగదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్నారు. అనంతరం విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవలు, వ్యవస్థ మెరుగుదలపై అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ,లైన్ మెన్ శ్రీనివాస్ అసిస్టెంట్ హెల్పర్ రామస్వామి శ్రీకాంత్ శ్రవణ్ లు రైతులు ఉన్నారు.

# వేములవాడ వార్త



## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను మంగళవారం చందుర్తి ఎంపీడీవో రాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులను, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

## వేములవాడ ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నికల పోలింగులో రాపెల్లి శ్రీనివాస్ 16 ఓట్ల తేడాతో అమరగొండ కిషన్పై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం ఆరు ఓట్ల తేడాతో కలీం పాషాపై గెలుపొందారు. కోశాధికారిగా గడీల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా మదాం బాబు గెలుపొందారు. ఇదిలా ఉండగా, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా కంకణాల సాయి శరత్ బాబు, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల శ్రీనివాస్, ఎనగందుల నగేష్, ఖాజా నయీముద్దీన్, గొంగళ్ళ రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, సయ్యద్ హబీబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గెలుపొందారని ఎన్నికల అధికారి రేగుల దేవేందర్, సహాయ అధికారి పారువెల్ల శ్రీనివాస్ ప్రకటించారు.

## ఉపాధి కూలీలు ఎండ తీవ్రతకు అప్రమత్తంగా ఉండాలి

సర్పంచి నాగభూషణం

నాగారంలో కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల అందజేత

**కోనరావుపేట రూరల్ ప్రభాతవార్త:**

ఉపాధి కూలీలు పనిచేసే సమయంలో ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ అప్పాల నాగభూషణం సూచించారు. మంగళవారం మండలంలోనినాగారం గ్రామంలో ఉపాధి జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను సర్పంచ్ నాగభూషణం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధి పనులు చేస్తున్న సమయంలో ఎండ తీవ్రతకు తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే కూలీలకు సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.



# పురిటి గడ్డలో మావోయిస్టు మాజీ అగ్రనేత

### బందు మిత్రులతో ఆత్మీయ పలకరింపు

### రాజిరెడ్డిని చూడడానికి తరలివచ్చిన ప్రజలు

**మంథని ప్రభాతవార్త:** దాదాపు అర్ధ శతాబ్దం అడవి బాట పట్టి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు దూరంగా ఉండి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి సుదీర్ఘకాలం అజ్ఞాతంలో ఉండి ఇటీవల ప్రభుత్వానికి లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు అగ్నత మల్ల రాజిరెడ్డి ఆలియా సంగ్రామ్ మంగళవారం ఆయన పుట్టిన పురిటి గడ్డకు చేరుకొని ఆత్మీయులను కలుసుకున్నారు. మంథని మండలం ఏక్లాస్పూర్ గ్రామ పరిధిలోని శాస్త్రులపల్లె గ్రామంలో పుట్టిన మావోయిస్టు మాజీ అగ్ర నాయకుడు మల్ల రాజిరెడ్డి ప్రభుత్వానికి లొంగిపోయిన తర్వాత తొలిసారిగా సొంత గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన పుట్టిన ఇంటిని చూసి భావోద్వేగానికి గురయ్యారు. కొంత సమయం పుట్టిన ఇంటిలో గడిపిన ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తన కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆత్మీయంగా పలకరించి పరిచయం చేసుకున్నారు. 40 సంవత్సరాల తర్వాత గ్రామానికి వచ్చిన రాజిరెడ్డిని



చూడడానికి గ్రామస్తులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడుతూ తాను ఇక నుండి ప్రజా జీవితంలో ఉంటానని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తాను నడుచుకుంటానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి తో గ్రామానికి చెందిన వారు ఫోటోలు దిగారు. అదేవిధంగా మల్ల రాజిరెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఆయనతో గ్రామస్తులు నెమరు వేసుకున్నారు. దాదాపు అర్ధ శతాబ్దం తర్వాత పుట్టిన గ్రామానికి చేరుకున్నారు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ రాకతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలి

### ముత్తారం ఎస్.ఐ ఎన్. రవి కుమార్

**ముత్తారం, ప్రభాతవార్త:**




ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని ముత్తారం ఎస్.ఐ ఎన్. రవి కుమార్ సూచించారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్.ఐ ఎన్.రవి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రవి కుమార్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్.ఐ ఎన్. రవి కుమార్ వెల్లడించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలోని సీతంపేటలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగిరెడ్డి పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్ మంగళవారంపర్యవేక్షించారు. గ్రామంలో ఉపాధి హామీ లో వాటర్ స్టోరేజ్ పనులను ప్రారంభించడం జరిగింది. దీంతో రైతులకు పంట పొలాలకు నిరంధించడానికి వాటర్ స్టోరేజ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతికూలి ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదవేనా రమేష్ వార్డు సభ్యులు,నరసయ్య ,చంద్రయ్య, శివ, అజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎండి జహంగీర్ తదితరులు ఉన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలి

**రామగిరి ప్రభాతవార్త:**



పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలని గ్రామ సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగిరెడ్డి పల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులన్నిటికీ గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ పశువులను వ్యాధులనుండి కాపాడుకోవాలని ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేయించే ఈ టీకాలు కాలికుంట నుండి పూర్తిగా సంరక్షి ంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాధవేణ రమేష్, వార్డు సభ్యులు నరసయ్య, పశు వైద్య సిబ్బంది నారాయణ, అత్తే మల్లికార్జున్, గోపాల మిత్రులు మార్క శ్రీనివాస్, కుంట కుమార్, కత్తెర్ల విజయ్ పాల్గొన్నారు .

## మావోయిస్టు మాజీ అగ్ర నేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం రాజిరెడ్డి స్వగ్రామమైన మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లికి మొదటి సారి రాగా విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ అక్కడకు వెళ్లి ఆయనను పలకరించారు. 40ఏండ్లు అజ్ఞాత జీవితం గడిపిన ఆయనను కలిసి నాటి నేటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మధూకర్ ఆనాడు ఉద్యమంలో ఎదురైన సంఘటనలు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల కోసం ఆనాడు అడవిబాట పట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపిన అనుభవాలను పుట్ట మధూకర్‌కు వివరించారు. సుమారు అరగంట పాటు ఆయనతో ముచ్చటించి నేటి పరిస్థితులపై తమ తమ అనుభవాలను పంచుకున్నారు.




## త్రీడి ఆర్టిస్ట్‌కి అంతర్జాతీయ అవార్డ్

**రామగిరి ప్రభాతవార్త:**



ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, మంథని జేఎన్టీయు కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక వేదికగా ఎనిఎల్ప్ గ్రూప్స్ బెంగళూరు వారు నిర్వహించే అంతర్జాతీయ అవార్డ్స్, గ్లోబల్ ఐకాన్ అవార్డ్‌కి కృష్ణని ఎంపిక చేశారు. మే 8 న శ్రీలంకలో శ్రీలంక ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ అవార్డ్ ను ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా శ్రీలంకలో త్రీడి ఆర్ట్ ని పరిచయం చేసే దిశగా చర్చలు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు. తెలంగాణ గౌరవాన్ని , దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల్లో చాటుతున్న కృష్ణ ను ప్రభుత్వ సలహాదారు కే కేశవ రావు తన నివాసంలో ప్రశంసించారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డా.నరేంద్ర కుమార్ కృష్ణను ఘనంగా సన్మానించి, కృష్ణ చేసే పని అద్భుతమని, ఇలాంటి త్రీడి చిత్రాలను తను ఎప్పుడూ చూడలేదని ప్రశంసించారు. ఈ సందర్భంగా కృష్ణ యూనివర్సిటీ పెద్దలకు, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగిరెడ్డి పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్ మంగళవారంపర్యవేక్షించారు. గ్రామంలో ఉపాధి హామీ లో వాటర్ స్టోరేజ్ పనులను ప్రారంభించడం జరిగింది. దీంతో రైతులకు పంట పొలాలకు నిరంధించడానికి వాటర్ స్టోరేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతికూలి ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదవేనా రమేష్ వార్డు సభ్యులు,నరసయ్య ,చంద్రయ్య, శివ, అజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎండి జహంగీర్ తదితరులు ఉన్నారు.

## 18న రాష్ట్ర స్థాయి ఉద్యమకారులు సమావేశానికి తరలిరండి

**మంథని ప్రభాతవార్త:**



హైదరాబాద్ వేదికగా ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి మంథని నియోజకవర్గ నాయకులు, ఉద్యమకారులు భారీగా తరలి రావాలని మంథని నియోజకవర్గ ముఖ్య ప్రతినిధులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విజయశాంతితో పాటు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు హాజరై దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఉద్యమకారుడు, కార్యకర్త బాధ్యతగా ఈ సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మంథని గడ్డ నుంచి మన గళాన్ని చాటాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వార్డు మెంబర్లను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

### వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్



**బుగ్గారం ప్రభాతవార్త:**అన్ని సదుపాయాలు ఉన్న బుగ్గారం మండల కేంద్రాన్ని కాదని కనీసం బస్సు సౌకర్యం, లేదా ప్యాసెంజర్ ఆటో సౌకర్యం వంటి రవాణా సదుపాయం కూడా లేని మారుమూల గ్రామం శెకల్ల రైతు వేదికలో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం అంటే వార్డు మెంబర్లను అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేయడమే అవుతుందని వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్ అన్నారు.మంగళ వారం ఆయన శెఖల్ల రైతు వేదికలో జరుగుతున్న వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులను సందర్శించారు. పలువురు వార్డ్ సభ్యులతో ఆయన వ్యక్తిగతంగా కలిసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.వివాదా స్పదంగా మారిన బుగ్గారం మండల వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులపై ఆయన ఆరా తీశారు. అక్షయ్ కుమార్ మాట్లాడుతూమండల పంచాయతీ అధికారులకు ఎలాంటి దురుద్దేశం లేకపోతే వారు ఎందుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. బుగ్గారం మండల కేంద్రంలో కాకుండా శెకల్ల గ్రామంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో అంతర్యం ఏమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను విస్మరించిన మండల పంచాయతీ అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శిక్షణకు హాజరయ్యే వార్డు సభ్యులకు మండల పంచాయతీ అధికారులే రవాణా భత్యాలు చెల్లించాలని కోరారు. శిక్షణ తరగతుల నిర్వహణకు బుగ్గారం మండల కేంద్రంలో వసతులు సరిగ్గా లేవని అధికారులు బహిరంగంగా చెప్పడం వారి భాధ్యతారాహిత్యం అన్నారు. బుగ్గారం మండల కేంద్రం అభివృద్ధి విషయంలో వారి నిరక్ష్య వైఖరికి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షుడు మేకల అక్షయ్ కుమార్ సూచించారు.

# ఉపాధి కూలీలకు శాపంగా మారిన 'వీబీజీరాంజీ' పథకం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి తీసుకువచ్చిన 'వీబీజీరాంజీ 2025' పథకం ఉపాధి కూలీల పాలిట శాపంగా మారిందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలు సడలించి ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.మంగళవారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐరిస్ విధానంలో హాజరు నమోదు చేయడం వల్ల అనేక మంది కూలీల పేర్లు నమోదు కాకపోవడంతో పని దొరకక తిరిగి వెళ్తున్నారని తెలిపారు.కూలీల నమోదు ప్రక్రియలో ఉన్న కఠిన నిబంధనలను సడలించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'వీబీజీరాంజీ' చట్టంపై పునఃసమీక్ష చేసి అవసరమైన మార్పులు చేయాలని కోరారు.మంత్రిగా వారంలో నాలుగు రోజులు హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తూ, మిగతా మూడు రోజులు ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి రోజు ఒక గ్రామంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.శ్రీరాములపల్లి గ్రామంలో ఇళ్లపై నుంచి వెళ్లుతున్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. గత 30 ఏళ్లుగా ఉన్న సమస్యను రెండు సంవత్సరాల్లో పరిష్కరించామని చెప్పారు. ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మాజిద్,ఎంపీడీవో రవీందర్రావు, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్,సర్పంచులు మేడిపల్లి రాంరెడ్డి, ఒరగంటీ తిరుపతి,కాసారపు అరవింద్ గౌడ్,మాజీ సర్పంచ్ శనిగరం మల్లేశం,మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్,రాజిరెడ్డి,పొన్నం రఘుపతి,అంజన్న, బాలే అశోక్,గజ్జెల సాయి,గంగరాజం, మోత్కు మల్లయ్య,నర్సవ్వ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం - యువతకు క్రికెట్ కిట్‌ల పంపిణీ

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో యువకులకు స్థానిక 7వ వార్డు సభ్యురాలు ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి ఉపసర్పంచ్ గురజల బుచ్చిరెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల యువతకు శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.క్రికెట్ కిట్‌లను స్పాన్సర్ చేసిన వార్డు సభ్యులను యూత్ సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగుట్ట శ్రీ రాజరాజేశ్వర యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి బిపి,షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,గ్రామ పాలకవర్గం,పంచాయతీ కార్యదర్శి సతీష్ ,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యం తదితర కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ధైర్యం చెప్పారు.గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన భూదమ్మ, గడప వెంకటయ్య, మల్లన్నపేటకు చెందిన భీమ రాజిరెడ్డి, తుమ్మనపల్లి రామకిష్టయ్య, రంగదామునిపల్లికి చెందిన గుర్రం భీమ్ రెడ్డి ఇటీవల అనారోగ్యం మరియు ఇతర కారణాలతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో కొప్పుల ఈశ్వర్ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్, సర్పంచులు గోలి లక్ష్మీ గంగారెడ్డి, సిద్ధంకి లక్ష్మీ మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపల్లి హనుమన్లు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి ,బలభక్తుల కిషన్, కందుకూరి సత్తయ్య, మాజీ ఎంపీటీసీలు గోస్కుల రాజన్న, భీమ సత్తయ్య, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ ,నాయకులు ఒరగంటి అశోక్ రావు, కచ్చు కొమురయ్య, ఆవారి చందు, భూషణం, కొక్కుల శ్రీనివాస్, మారంపల్లి బాబు , బండి విజయ్, కడమండ వెంకటి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ మాజీ సర్పంచ్ గాదె తిరుపతి తండ్రి గాదె రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్న, బుగ్గారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు సరోజన కుమారుడు సురేష్ అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, పొన్నం సత్తన్న, మసాజ్ రెడ్డి, దసర్థి పూర్ణచందర్, ఎల్ల గౌడ్, నరేష్, బుచ్చన్న తదితరులు ఉన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు లేని పేదింటి యువతి వివాహానికి భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించింది. ధర్మపురి మండలం నేరెళ్ల గోవిందుపల్లి గ్రామానికి చెందిన తోట్ల రేణుక తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తోంది. ఇటీవల ఆమె వివాహం నిశ్చయమైనప్పటికీ, పెళ్లి ఖర్చులు మరియు అవసరమైన సామాగ్రి లేక ఇబ్బందులు ఎదుర్కొంది.ఈ విషయాన్ని తెలుసుకున్న జగిత్యాల జిల్లా బీజేపీ మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి ఆధ్వర్యంలో, భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ తరపున రేణుకకు పుస్తే, మట్టెలు, చీరలు, పెళ్లికి కావలసిన ఇతర సామాగ్రి తో పాటు నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. సహాయం అందించిన దాతలకు స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులకు రేణుక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామ అనంతరెడ్డి సహా పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## ఫోర్జరీ ఆరోపణలు

### 11వ డివిజన్‌లో దుమారం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ రాజకీయాల్లో ఫోర్జరీ ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. కారంగుల వాణి (రమ్య) నకిలీ పత్రాలతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారనే ఆరోపణలపై, ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయించారు.ఈ వ్యవహారంపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ నేతృత్వంలో పిటిషన్లు దాఖలయ్యాయి. నకిలీ ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్లు, అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు సమర్పించారనే ఆరోపణలు పిటిషన్‌లో ప్రస్తావించబడ్డాయి.ప్రస్తుతం ఈ కేసు తెలంగాణ హైకోర్టు డబ్లు . పీ నం.10304/2026. తో పాటు పెద్దపల్లి జిల్లా కోర్టు (ఈ. పీ / ఓ. పీ) నం. 1/2026. లో విచారణలో ఉంది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.ఫోర్జరీ ఆరోపణలు రుజువైతే సంబంధిత అభ్యర్థిని అనర్హురాలిగా ప్రకటించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామం స్థానికంగా రాజకీయ ఉద్రిక్తతలకు దారితీస్తోంది.

# విద్యార్థులు పాఠశాలలోని వసతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే
- బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ,తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు



చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులు రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశంలో సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ, కేసుల ఛేదనపై సమీక్షిస్తూ నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పల్లెలకు మెరుగైన రవాణా ఏర్పాటు చేస్తా

- త్వరలో వేగురుపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి కృషి
- ఎమ్మెల్యే కవ్వంపల్లి, కలెక్టర్ చిత్ర మిశ్రా

**మానకొండూర్,ప్రభాతవార్త :**



మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రోడ్డు దుస్థితిపై, కల్వాట్లను జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ మంగళ వారం పరిశీలించారు. మాన కొండూరు మండలంలోని శ్రీనివాస్ నగర్, జగ్గయ్య పల్లి, లింగాపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూరు గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన్ని, కల్వాట్లను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రోడ్లపై నడుస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూరు నుండి లింగాపూర్ నుండి వెల్ది వైపుగా లక్ష్మీపూర్ వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారిందన్నారు. రోడ్డు దుస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరు కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. రోడ్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారడంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు తక్షణమే ఆమె సానుకూలంగా స్పందిస్తూ రోడ్ల ను పరిశీలించడం జరిగిందన్నారు. మానకొండూరు నుండి వేగురుపల్లి రోడ్ల దుస్థితిని ప్రత్యక్షంగా చూడటం వల్ల జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమస్య తీవ్రతను గుర్తించి సమస్య నివారణకు సానుకూలత వ్యక్తం చేశారన్నారు. మండలంలోని ప్రతి పల్లెకు మెరుగైన రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే ఈ మార్గంలో కొత్త రోడ్లు వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రజలకు రోడ్డు కష్టాలు తీరని ఉన్నాయన్నారు. దీంతో మానకొం డూరు నుండి వేగురుపల్లి ఊటూరు వరకు రోడ్డుకు మహర్దశ పట్టే యోగం ఉందన్నారు. కొత్త రోడ్డు వేసేందుకు ప్రభుత్వపరంగా అనుమతి రానున్నాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహశీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్గి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి కిషోర్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రుద్రవరం సాయికుమార్, గోపు శ్రీనివాస్ రెడ్డి,బుర్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ మంట.. తీరని చింత

- ఎలా వండేది.. ఎట్టా బతికేది..
- మూత పడుతున్న హోటళ్లు

**ప్రభాతవార్త కోనరావుపేట:**



యుద్ధం కారణంగా గ్యాస్ సిలిండర్లు దొరకడం లేదు. రోజువారీ సరఫరాకు అంతరాయం కలగడంతో హోటల్స్ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధిక ధరలు చెల్లించి సిలిండర్లు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో చిరు వ్యాపారులు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, , పునుగు, బజ్జీ వ్యాపారాలు మూసి వేస్తున్నారు. మరికొందరు గ్యాస్ సిలిండర్ లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఇందులో కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటు చేసుకుంటుండగా.. మరికొందరు స్టవ్ ఏర్పాటు చేసుకుంటున్నారు ఒకానొక సమయంలో డీజిల్ స్టవ్ ధర రూ.1000 ఉండగా.. ప్రస్తుతం వాటి ధర రూ.3000 నుంచి 4000 వరకు ఉంది. తప్పని పరిస్థితిలో కొనుగోలు చేయాల్సి వస్తోందని హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. అలాగే వీటికి డిమాండ్ ఉండటంతో ఇవి సైతం దొరకడం లేదు. ఈ ప్రభావంతో టిఫిన్స్, మీల్స్ ధరలు పెంచి అమ్ముకాలు చేస్తున్నారు. నోటి వరకు ముద్ద చేరాలంటే గృహిణులకు కట్టెల పొయ్యి వండక తప్పడం లేదు. కానీ గ్యాస్ కొరతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడు తున్నప్పటికీ, పట్టణాలు, పల్లెల్లో మాత్రం జనం గ్యాస్ సిలిండర్ల కోసం పడిగాపులు కాచే పరిస్థితి నెలకొంది. హోటల్ యజమానులు కట్టెల పొయ్యితో టిఫిన్లు వండుతున్నారు మరికొందరు సిలిండర్ల కొరతతో మూసివేశారు టిఫిన్ రేట్లు పెంచి సిలిండర్లు కోరుతూనే పెంచినమని చెప్తున్నారు ప్రభుత్వం మాత్రం సిలిండర్ల కొరత లేదని ప్రకటనలు చేస్తున్నారు కానీ ప్రకటనలు అమలు కావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సిలిండర్ బుక్ చేసిన చాలా రోజుల తర్వాత సిలిండర్లు వస్తున్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి సిలిండర్ల కొరత తీర్చాలని హోటల్ యజమానులు కోరుతున్నారు

# వైద్య రంగంలో పెద్దపల్లి ఆసుపత్రి సరికొత్త చరిత్ర

- ఒకేసారి నాలుగు పురస్కారాలు
- ఉత్తమ పనితీరుకు సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్,
- డాక్టర్ సంధ్యా రాణిలకు అవార్డుల ప్రదానం






**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి నాలుగు అవార్డులను సొంతం చేసుకుంది. మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఈ పురస్కారాలను అందజేశారు. జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ బెస్ట్ సూపరింటెండెంట్, అనస్థటిస్ట్, సివిల్ సర్జన్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మొదటి అవార్డును అందుకున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం అమలులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు, టీహబ్ ద్వారా రికార్డు స్థాయిలో రక్త పరీక్షలు చేసినందుకు గాను డాక్టర్ డాక్టర్ కొండా శ్రీధర్ మరిన్ని అవార్డులను స్వీకరించారు. రేడియాలజీ విభాగంలో ఎక్కువ సంఖ్యలో స్కానింగ్ లు నిర్వహించినందుకు గాను డాక్టర్ సంధ్యా రాణికి కూడా మంత్రి అవార్డును అందజేశారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి ఒకేసారి ఇన్ని పురస్కారాలు రావడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్, డాక్టర్ సంధ్యా రాణిలను పలువురు అభినందించారు.

## ఈ నెల 26 నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ వెల్లడి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలో ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఈ నెల 26, 27 తేదీలలో మేడ్చల్ జిల్లా హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 26 మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల లోపు హకీంపేట్ పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, మూడవ తరగతి స్టడీ సర్టిఫికేట్, ప్రోగ్రెస్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (అసలు పత్రాలతో పాటు 4 సెట్ల జిరాక్స్ కాపీలు), మరియు 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల



**జగిత్యాలబ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని వారి కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసిన జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ఉన్నారు.

## జగిత్యాల శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం

ఆసుపత్రికి తరలింపు





**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోని నూకపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆటో డ్రైవర్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం జగిత్యాల పట్టణం నుండి నూకపల్లి గ్రామానికి ఒక ఆటో వెళ్తుండగా, కరీంనగర్ వైపు నుండి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు నూకపల్లి వద్ద అత్యంత వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. బస్సు ఢీకొన్న ధాటికి ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది డ్రైవర్ ఆ క్యాబిన్‌లోనే చిక్కుకుపోయి తీవ్ర రక్తస్రావానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుడిని కాపాడాల్సిన బస్సు డ్రైవర్, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. బస్సును అక్కడే నిలిపివేసి ఘటనా స్థలం నుండి పరారయ్యారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని, ప్రమాదం జరిగిన తర్వాత డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని గ్రామస్తులు, ఇతర వాహనదారులు మానవత్వంతో స్పందించారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, ఆటోలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను అతికష్టం మీద బయటకు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి, అత్యవసరంగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్సీ కార్పొరేషన్ షెటర్ల కేటాయింపులో అక్రమాలపై వినతి

మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** అన్నపూర్ణ చౌరస్తాలో గల ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన 3 షెటర్లను ఎస్సీ వర్గాలకు కాకుండా బిసి వర్గాలకు కేటాయించిన అంశంపై స్థానిక ఎస్సీ సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తులు, వనరులు ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించబడినవని, వాటిని ఇతర వర్గాలకు కేటాయించడం అన్యాయమని వారు పేర్కొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం.. జీవనశైలి మార్పులతోనే ఆరోగ్యం సాధ్యం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి




ఒక్కరి చేతిలోనే ఉందని, మంచి జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లతోనే అది సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో తాజా కూరగాయలు, పండ్లు, మిల్లెట్స్ మరియు పెరుగు వంటి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలని, జంక్ ఫుడ్ మరియు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా వ్యాయామం చేయాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, 14 నుండి 15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ (బీజు) వ్యాక్సిన్ వేయించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, ఆర్ఎంఒ డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీ భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, వెంకటేశ్వర్లు, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం ను దర్శించుకున్న మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్

**వెంకటాపూర్, (రామప్ప) ప్రభాతవార్త:** మండలంలోని పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయంను మంగళవారం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి. నరసింహా రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి శేషవస్త్రాలను బహూకరించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి చరిత్రకారుడు ఈమని శివనాగిరెడ్డి, టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ప్రముఖ చరిత్రకారుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, యువ చరిత్రకారుడు అరవింద్ ఆర్య, తహసీల్దార్ గిరిబాబు,, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీస్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి స్టేట్ అవార్డు

**పెనుబల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికు స్టేట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, డాక్టర్ బి. శివకృష్ణ లకు స్టేట్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నరసింహా, హెల్త్ సెక్రటరి క్రిస్టినా చౌన్సు, కమీషనర్ టివివిపి డాక్టర్ అజయ్ కుమార్, ఖమ్మం డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి మధ్యవర్తులు అవసరం లేదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారానికి మధ్యవర్తులు అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సేవలు అందించే పేరుతో కొంతమంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. అలాగే బుధవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో వివరించారు.

## పదో తరగతి జీవ శాస్త్రం పరీక్షకు 99.9 శాతం హాజరు

జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదో తరగతి జీవ శాస్త్రం పరీక్షకు 99.9 శాతం హాజరు నమోదైందని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షల సరళిపై జి.శారద ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో పదో తరగతి జీవ శాస్త్రం పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు 7495 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 7485 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, మొత్తం 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని వెల్లడించారు. ఇట్టి పరీక్షకు సంబంధించి జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## రసాయనాల నియంత్రణతో క్యాన్సర్ నివారణ

సర్పంచ్ నరేష్ నాయక్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రసాయన ఎరువులు వాడకంతో రైతులు అనారోగ్య పాలవడమే కాకుండా క్యాన్సర్ బారిన పడుతున్నారని, వాటి నియంత్రణతోనే రోగాలను నివారించవచ్చని సర్పంచ్ బానోత్ సురేష్ నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని జై సేవాలాల్ భూక్యారెడ్డి తండాలో సర్పంచ్ నరేష్ నాయక్ రైతులకు, తండావాసులకు రసాయన ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కాలంలో వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వినియోగించడం జరుగుతుందన్నారు. పంటలకుడ్రోన్‌ల ద్వారా పిచికారీ చేసే విధానం విస్తరిస్తుండటంతో, రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పిచ్చికారి చేస్తుండడంతో దాని ప్రభావం పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై తీవ్రంగా పడే అవకాశం ఉందన్నారు. పంజాబ్ రాష్ట్రంలో అధిక రసాయన వినియోగం కారణంగా క్యాన్సర్ కేసులు పెరిగిన విషయం తెలిసిందేనని, అదే పరిస్థితి తెలంగాణలో ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనాల అవశేషాలు ఆహారంలోకి చేరడం, నీటి వనరులు కాలుష్యానికి గురికావడం, గాలి ద్వారా వ్యాప్తి చెందడం ప్రజల అనారోగ్యానికి కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంపై కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్గానిక్ ఫార్మింగ్ ను ప్రోత్సహించి, డ్రోన్ పిచికారీపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకుంటూ, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నరేష్ నాయక్ కోరారు. ఇక్కడ రైతులు, స్థానికులు ఉన్నారు.



## పారమితలో పిబిఎల్ అవార్డుల ప్రధానోత్సవం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

కరీంనగర్ అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌లో 202526 విద్యాసంవత్సరానికి ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ (పి.బి.ఎల్) అవార్డుల ప్రధానోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా



హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనం ద్వారా విద్యార్థులు సామాజిక సవాళ్లకు పరిష్కారాలు కనుగొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పి.బి.ఎల్ విధానం విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే వినూత్న విద్యా విధానమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 200 మంది విద్యార్థులతో కూడిన 80 ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. పరిశోధన, సామాజిక అంశాలు, సేకరణ వంటి విభాగాల్లో రూపొందించిన ఈ ప్రాజెక్టులను నిపుణుల బృందం పరిశీలించి, ప్రతి తరగతి నుండి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి మొత్తం 12 ప్రాజెక్టులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఏర్పాటు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి మంగళవారం రోజున కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీహరి హర హిందూ సమ్మేళనసమితిగా ఈ కమిటీకి నామకరణం చేశారు. కమిటీకి అధ్యక్షులుగా భీమర లక్ష్మన్,




ఉపాధ్యక్షులుగా దేవునూరు చంద్రయ్య, గట్టు ఎల్లయ్య, కోశాధికారి అచ్చ రవీందర్, కార్యదర్శిలు గా గునుకుల మధుసూదన్ రెడ్డి, నడిగొట్టు కిరణ్, ముంజ చంద్రయ్య, కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ అనిల్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండ ప్రముఖ ఆవుల కుమార్ జిల్లా సేవ ప్రముఖ్ మొగిలి సంపత్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత గురించి వివరించారు. దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో నేటి పాలకులు ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని, ఐకమత్యాన్ని నింపడం, దేవాలయ వ్యవస్థ పటిష్ఠం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## విద్యార్థులకు ఫైనాన్షియల్ లిట్రసీపై అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల పరిధిలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశాల మేరకు "ఫైనాన్షియల్ లిట్రసీ ఫర్ హై స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు.విద్యార్థులు చిన్ననాటి



నుంచే ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని, మనీ మేనేజ్‌మెంట్ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం లక్ష్మణ్ రావు సూచించారు.

మనీ మేనేజ్‌మెంట్,

బ్యాంకింగ్ సేవలు, వివిధ రకాల బ్యాంక్ ఖాతాలు (సేవింగ్స్ , కరెంట్, రికర్రింగ్ డిపాజిట్స్ ) వాటి ఉపయోగాలు బ్యాంకింగ్ లావాదేవీల గురించి, ప్రస్తుత డిజిటల్ యుగంలో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ షేర్ చేయకూడదని మొదలగు అంశాలను పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి జీవన నైపుణ్యాల (లైఫ్ స్కిల్స్ ) పై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సోషల్ స్టడీస్ డిపార్ట్మెంట్ బాధ్యులు పి రాములు, ఏ సురేందర్, ఎస్కే ఆసిఫ్ అలీతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ నైపుణ్యంలో శిక్షణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మెలుగు ప్రశాంత్ కుమార్, మెప్మా పిడి స్వరూప రాణి, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు ఉచిత కుట్టుమిషన్ నైపుణ్యంలో మెలుకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఎం.సి మల్లేశ్వరీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని సంఘ సభ్యులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ ఉంటారని, దానిలో నైపుణ్యం పెంచేందుకు ఇది ఒక్క గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో 41మంది సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు సాధన, మెప్మా సి.ఎల్.ఆర్పీలు జ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్‌లో అమ్ముతున్న సిలెండర్ల పట్టివేత

గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కస్టమర్లకు కాకుండా బయట బ్లాక్‌లో అమ్ముతుండడంతో దాడి చేసి పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ వసంత్‌కుమార్ తెలిపారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని గ్యాస్



ఏజెన్సీకి చెందిన డెలివరి బాయ్ మంగళవారం తమ ట్రాలీలో తరలిస్తున్న గ్యాస్ సిలెండర్ల నుండి 5 గ్యాస్ సిలెండర్లను గూడూరులోని నెక్కొండ రోడ్డులో ఉన్న బతుకమ్మఘాట్ వద్ద కస్టమర్స్‌కు కాకుండా వేరే వారికి బ్లాక్‌లో విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న గ్యాస్ సిలెండర్లను మహబూబాబాద్ సివిల్ సప్లయ్ డిటికి అప్పగించడం జరిగిందని, ఆ తర్వాత విచారణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డి ప్రభాకర్, లక్ష్మారెడ్డి, డిటి సత్యనారాయణ, గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి గ్యాస్ సిలెండర్లను తగు భద్రత నిమిత్తం కేసముద్రం గ్యాస్ ఏజెన్సీ వారి వద్ద భద్రపరచినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సిలెండర్లను అక్కడే భద్రపరచనున్నట్లు సిఐ తెలిపారు.

## నియోజకవర్గం డిమాండ్‌తో డిఎస్ఎఫ్ఐ ప్రదర్శన

గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేసారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో సంఘం జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల




ఇంచార్జి బానోతు రవీందర్ మాట్లాడుతూ గతంలో సమితి, తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం పలు ప్రభుత్వ శాఖలకు గూడూరు డివిజన్ కేంద్రంగా కూడా కొనసాగుతున్నదన్నారు. త్వరలో చేపట్టనున్న పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గూడూరుకు ప్రాధాన్యతనిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని డిమాండ్ చేసారు. నియోజకవర్గాన్ని సాధించుకునే వరకు విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, శ్రీకాంత్, అంజన్న, వాసు, బాలాజీ, వెంకటేష్, వీరన్న, చరణ్, మోహన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గూడూరుకు చెందిన వరికుప్పల దేవేందర్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.75 లక్షల చెక్కును సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ మంగళవారం అందజేసారు. స్థానిక గ్రామపంచాయతి ప్రాంగణంలో నిర్వహించిన చెక్కు పంపిణి కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్, పొన్నం వెంకన్న, షాజహాన్, వార్డు సభ్యులు ఇనుముల యాకాంబ్రం, పత్తెం వెంకన్న, దారావత్ కిషన్, నక్క సతీష్, వాంకుడోతు జ్యోతి, భద్రమ్మ, మౌనిక పాల్గొన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.....

**హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్(ప్రభు)..**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించింది.అందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో




భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న సాయంత్రం బి.ఎస్.పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఎస్పీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అంబాల ప్రభాకర్ (ప్రభు) పిలుపునిచ్చారు.మంగళవారం జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్చార్జ్ దొడ్డే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వేల్పుల మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు దాసరపు మహేందర్, బీసీ సంఘాల సమన్వయ కమిటీ హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల మల్లయ్య యాదవ్,సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్, గంగారపు ప్రశాంత్, అంబాల అంజి, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు ఎంపికైన జమ్మికుంట వాసి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురం 15వ వార్డుకి చెందిన పాతకాల ప్రశాంత్ జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు ఎంపికయ్యారు.



ఏప్రిల్ 8 నుండి 12 వరకు ఒడిశా రాష్ట్రంలోని కటక్ నగరంలో నిర్వహించనున్న ఫస్ట్ ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆయన పాల్గొన నున్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ పి ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ 2012 సంవత్సరం నుంచి అథ్లెటిక్స్‌లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. క్రీడల్లో తన ప్రతిభను కొనసాగిస్తూ రోయింగ్‌లోనూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు ప్రశాంత్‌కు అభినందనలు తెలుపుతూ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

## ఈనెల 10న హుండీ లెక్కింపు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

అపర భద్రాద్రి పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల హుండీల లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఈ నెల 10న శుక్రవారం ఉదయం 9:00 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.హుండీ లెక్కింపులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న భక్తులు శుక్రవారం ఉదయం 9:00 గంటల లోపు డ్రెస్ కోడ్ లుంగీ బనియన్ ధరించి హాజరుకావాలని వారు కోరారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు.....

**ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్స వాల సందర్భంగా దాదాపు 13 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు భక్తులకు సహకరించిన జమ్మికుంట కాటన్ మిల్లర్స్,



పారాబోయిల్డ్ రైస్ మిల్లర్స్, రా రైస్ మిల్లర్స్ అన్నదాన కార్యక్రమం,అన్ని శాఖల అధికారులకు జిల్లా యంత్రాంగానికి,పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ,ఆర్టీసీ యాజమాన్యం, రెవెన్యూ శాఖ 108,మున్సిపాలిటీ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, 18 గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు,అర్చకులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖ అధికారులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుం బానికి ఆ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మా పాలకవర్గం తరఫున కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేం దర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి,ఎడ్ల కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

## పరీక్షల భయం వద్దు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేద్దాం..

**కేజీబీవీలో విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు..**

**మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ దిశానిర్దేశం..**

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. 'పరీక్షల భయం వద్దు ఆత్మవిశ్వాసంతో



ముందడుగు వేద్దాం' అనే అంశంపై ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు.పరీక్షలు అంటే భయం కాదని, అది కేవలం ఒక ప్రక్రియ మాత్రమేనని డాక్టర్ ప్రహసిత్ పేర్కొన్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం అవసరమని వివరించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, సానుకూల దృక్పథంతో ఉంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఆయన సూచించారు.ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన మెళకువలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు."విద్యార్థినులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధించగలరు" అని డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, డాక్టర్ ప్రహసిత్ సూచనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి..

**సి పి ఎం మండల కన్వీనర్.**

వీణ వంక,(ప్రభాత వార్త:

గత మూడు నెలలుగా పెండింగులో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు



వెంటనే విడుదల చేయాలని సి పి ఎం మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం మండలములోని ఎలబాక గ్రామములో పని ప్రదేశాన్ని సందర్శించి,కార్మికుల సమస్యలైన చాల మంది కార్మికుల ఫోటోలు క్యాప్చర్ కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగు నీరు,టెంట్లు ఏర్పాటు చేయలేదని వివరించారు.పెండింగ్ వేతనాలు చెల్లించినట్లయితే కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రేపు స్వర్గీయ ముద్దసాని విగ్రహావిష్కరణ....

వీణ వంక,(ప్రభాత వార్త:

రేపు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం సదాశివపల్లి లో వీణవంక మండలము మామిడాలపల్లి వాస్తవ్యుడు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతుందని,దీనికి దామోదర్ రెడ్డి అభిమాన నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని వీణవంక మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంగాడి తిరుపతి రెడ్డి మంగళవారం తెలిపారు.

## ఘనంగా జీవి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు( జీవిఆర్ ) జన్మదిన వేడుకలు మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద నిర్వహించిన జీవీఆర్ జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జీవి రామకృష్ణారావు ముందుండి పోరాటం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో జీవిఆర్ ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి శేఖర్ గౌడ్, రావుల రమేష్, గంప వెంకన్న, సిద్దం వేణు, మండల నాయకులు శాతరాజు యాదగిరి, సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పార్వంద్ కిషన్, పడాల సత్యనారాయణ, వేన్న అనిల్, తల పెల్లి సంపత్ గౌడ్, మండల నాయకులు పిట్టల మధు, దండ బోయిన శేఖర్, గుర్రం కిరణ్, ఎడ్ల సతీష్, పాదం సందీప్, దిలీప్, ఎర్ర మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

